ANDHRA BHOOMI SECUNDERABAD Phone No. 74003.

ఉదయం ★ ★ Regd: A-309

ఆంధ్రభూమి

ఎడిటర్: గో రా శా స్త్రి

110348

నంపుటి: 2 సంచిక: 222 ★ సికిందరాబాద్, 28-5-1962 సోమవారం ★ 4 పేజీలు: 7 నయా పైసలు

ఆగ్రాలో ఎలుకల దండయాత్ర

ఆగ్రా, మే 27

ఆగ్రాలో నేల ఈనినట్టుగా ఎలుకల సంఖ్య నానాటికీ పెరిగి పోతూ ఉంది. ఎవరైనా ఒక మాంత్రికుడు ఈ ఎలుకలన్నిటిని సృష్టించి నగరంపైకి దండయాత్ర పంపుతూ ఉన్నాడేమో నన్నంత భయానకంగా ఉంది. ఎలుకల బెడద ఇళ్ళలో, దుకాణాలలో ఆహార ధాన్యాలను ఎలుకలు బ్రతక నివ్వడం లేదు. ఎలుక కాటువల్ల ఆస్పత్రికి వచ్చిన అనేక మంది పిల్లలకు చికిత్స చేసినట్టుగా కూడా స్థానిక డాక్టర్లు చెబుతున్నారు.

బ్రిటన్‌లో పోలీసుల కొరత

లండన్, మే 27

గత మార్చి నెలాఖరు వరకు బ్రిటిష్‌లో పోలీసుల సంఖ్య 4500 అని లెక్కపేశారు. బ్రిటన్ హోం శాఖలో స్టేట్ మంత్రి శ్రీ రెంటోన్ ఈ విషయాన్ని పోలీస్ ఫెడరేషన్ మహాసభలో తెలుపుతూ, "మన దేశంలో పోలీసుల కొరత చాలా ఎక్కువగా ఉందని", అన్నారు.

మారణహోమం నుంచి మానవజాతిని కాపాడగలది కారుణ్యమే

ఆంధ్ర మహిళా సభ రజతోత్సవాలను ప్రారంభిస్తూ రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ ఉద్బోధ

ఉత్తమ గుణగణాలను అలవరచుకొనవలెనని విద్యావంతులకు విజ్ఞప్తి

మద్రాసు మే 27

మానవత్వానికి ప్రదాన చిహ్నమైన కరుణ ప్రదర్శించడం ద్వారా మానవజాతి నేడు ఎదుర్కొంటున్న ప్రమాదాన్ని తొలగించడం సాధ్యమౌతుందని రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ నేడిక్కడ అభిభాషించారు.

రాష్ట్రపతి ఆంధ్ర మహిళా సభ రజతోత్సవాలను ప్రారంభించిన సందర్భంలో పైవిధంగా అన్నారు. సభకు పలువురు ప్రముఖులు హాజరైనారు. మానవులలో కారుణ్యాభివృద్ధికి విద్యావంతులు కృషి చేయాలనీ, కారుణ్యమే మానవత్వానికి చిహ్నమని ఆదిలోపించిన సభలో మానవులు పశువులతో సమానమని ఆయన అన్నారు

ప్రజలు పరస్పరం గౌరవం కనుపరచే పద్ధతిని అభివృద్ధి చేసుకోడం అత్యవసరమని చెప్పారు.

రాష్ట్రపతి యింకా యిలా అన్నారు "నేడు మనం సోషలిజాన్ని గురించి ఎంతో మాట్లాడుతున్నాం. అయితే యితరులవల్ల మర్యాద పరిరక్షించడమే నిజమైన సోషలిజానికి అర్థం పద్ధతిని ఆచరణలోపెట్టి మానవులందరిని ఇత్మీయులుగా పరిగణించి నప్పుడే శాస్త్రీయమైన సోషలిజం నెలకొంటుంది అది క్రమేణా సోషలిజం యితర రూపాలను పేరొందింపచేస్తుంది.

మద్రాసు గవర్నర్ శ్రీ విష్ణురాం మేధి సభకు అధ్యక్షత వహించారు. ఆంధ్ర మహిళా సభ అవరణలోకన్నుల ఆనందపూరా వందిరి నిర్మించారు సభకు హాజరైన ప్రముఖులలో స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీమాన్ రాజగోపాలాచారి మహారాష్ట్ర గవర్నర్ డాక్టర్ పి. సుబ్బరాయన్ మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ ప్రభృతులు ఉన్నారు.

స్త్రీలు పిల్లల శరీర బుద్ధి వికాసాలకు తోడ్పడడమే ఆంధ్ర మహిళాసభ ప్రధాన ఆశయమని రాష్ట్రపతి తొలుత పేర్కొన్నారు. విద్యా విధానాన్ని గురించి చర్చిస్తూ విద్యార్థులలో తెలివి తేటలను అభివృద్ధి పరచడం మంచిదా లేక వారిని పరిపూర్ణ మానవులుగా తీర్చి దిద్దడం మంచిదా అని ప్రశ్నించారు.

విద్యావంతులు ధనవంతులుగా ఉన్నప్పటికి ఆత్మ అవిజ్ఞానంతో బాధపడుతున్న అనేక రకాల ప్రజలను నేడు మనం చూస్తున్నామని డాక్టర్ రాధాకృష్ణన్ చెప్పారు

అణ్వస్త్ర యుద్ధవిరామాచాన్ని విశ్వ ప్రేమ ద్వారా కారుణ్యం ద్వారా మాత్రమే నివారించవచ్చునని రాష్ట్రపతి అన్నారు. సాంకేతిక విద్య అణు బాంబుల ఉత్పత్తి, దౌత్యవ్యూహాలు, అణ్వస్త్రయుద్ధ ప్రమాద నివారణకు మార్గాలు కావని ఆయన చెప్పారు. మానవుని స్వజాతాత్మకమైన ప్రేమ ఒక అద్భుత శక్తి అనీ ఈ అద్భుత శక్తి ద్వారానే అణ్వస్త్ర యుద్ధ ప్రమాదాన్ని అధిగమించ గలవని, రాష్ట్రపతి వక్కాణించారు మదరాసు గవర్నర్ శ్రీ విష్ణురాం మేహాది సభకు అధ్యక్షత వహించారు ఆయన సభలో మాట్లాడుతూ ఆంధ్ర మహిళా సభ కృషిని ప్రశంసించారు.

ఆంధ్ర మహిళా సభ రజతోత్సవానికి రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణ నేడు ఇక్కడ ప్రారంభోత్సవం జరిపారు.

నేడు ఉదయం ఇక్కడ ఏర్పాటైన శిశుప్రదర్శనంలో పెట్టిన బారికి ఆయన బహుమతులను ప్రదానం చేశారు.

ఆరోగ్యవంతులైన తమ పాపలను సగర్వంగా ఎత్తుకొన్న వారి తల్లులు ఆ బహుమతులను స్వీకరించారు. రాష్ట్రపతి ఆ పసిపాపల పాలబుగ్గలను వాత్సల్య పరస్కరంగా నిమిరారు

రాష్ట్రపతి మహిళాసభ ఆవరణలో ప్రవేశించే సరికి సాంప్రదాయానుసారం పురోహితుల వేదోక్త మంత్ర పఠనం నాదస్వర వాద్య ఘోషలతో స్వాగతమివ్వటం జరిగింది.

మద్రాస్ రాష్ట్ర గవర్నర్ శ్రీ విష్ణురాం మేహిది మహిళాసభ సంస్థాపకులైన శ్రీమతి దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ వెంటరాగా రాష్ట్రపతి సభ నర్సింగ్ హోంలోని వివిధ భవనాలను సందర్శించారు, శిశు వ్యాధుల చికిత్సా భాగంలో వికలాంగులైన శిశువులు కన్పించేసరికి రాష్ట్రపతి కళ్ళు చెమ్మగిల్లాయి.

నర్సింగ్ హోమ్ మంచి ఆయన జూబ్లీహోలుకు వెడుతుండగా అక్కడి నర్సులు వారి కిరువైపుల బారులుతీర్చి నిలిచి గౌరవ వందనం సమర్పించారు.

జూబ్లీహాలులో ప్రవేశిస్తున్న రాష్ట్రపతికి మహారాష్ట్ర గవర్నర్ డాక్టర్ పి. సుబ్బరాయన్ తదితర అతిథులు సమాదరపూర్వకంగా స్వాగతమిచ్చారు

జ్యోతిని వెలిగించి అక్షరూపాయలతో నిర్మితమైన రజతోత్సవ హాలుకు రాష్ట్రపతి ప్రారంభోత్సవం జరిపారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మంజూరు చేసిన గ్రాంటుతో ఈ హాలు నిర్మితమైనది.

కేంద్ర ప్రభుత్వ సహాయంతో నిర్మితం కానున్న టూరిస్ట్‌హోల్ స్థలాన్నికూడా ఆయన దర్శించారు ఈ భవన నిర్మాణానికి డాక్టర్ సుబ్బరాయన్ శంకుస్థాపన జరుపుతారు

మూడు రోజులపాటు జరుగనున్న ఈ రజతోత్సవ కార్యక్రమాలను డాక్టర్ రాధాకృష్ణ నేడు సాయంత్ర ప్రారంభిస్తారు.

పెకింగ్ రెవ్యూ పత్రికపై నిషేధం

ప్రజలన్నీ ప్రభుత్వ స్వాధీనం

న్యూఢిల్లీ, మే 27

పెకింగ్ రెవ్యూ అనే పత్రిక యొక్క 1962 ఏప్రిల్ 20వ తేదీగల 16వ సంచికను భారత ప్రభుత్వం నిషేధించింది ఈ పత్రిక చైనాలోని పెకింగ్ (బీజింగ్)లో పెకింగ్ రెవ్యూ పాయ్‌వాన్ జాంగ్ చే ప్రచురితమవుతుంది చైనాలో ముద్రించబడింది.

1961లోని క్రిమినల్ లా సవరణ చట్టంలోని 4వ సెక్షను క్రింద జారీ అయిన ఈ ఉత్తరువును అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకూ, కేంద్ర పాలితప్రాంతాలకూ అందచేశారు.

ఈ సంచికలో "చైనా భారత దేశాల సంబంధాలు చైనా, భారత ప్రభుత్వాల మధ్య జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలపై వివరణ" అన్న పేరుగల వ్యాసం భారతదేశ శాంతి భద్రతలకు భంగం కలిగించేదిగా ఉండడంచేత భారత ప్రభుత్వం ఈ సంచికను నిషేధించింది. ఈ సంచిక నత్రులన్నింటిని, ఆ పత్రికయాలు ప్రచురించిన ఇతర వ్యాసాలు, ఫుటోగ్రాఫులు, బాటి అను బంధాలు దానిలోని భాగాలు ప్రభుత్వానికి స్వాధీన పరచవలసి ఉన్నది

ఉగాండాకు కొత్త జాతీయ పతాకం

కంపాలా, మే 27

ఉగాండాకు ఒక క్రొత్తజండా యేర్పాటు చెయ్యబడింది. ఈజెండాలో పలువు, పసుపుపచ్చ, ఎరుపురంగులలో అడు-అడ్డచారలు ఉంటాయి. ఒక తెల్లని వర్తులా కారంలోపల కొండి ఉండే ఒక కొంగచిత్రం ఉంటుంది. ఈ మూడు రంగులు ఆఫ్రికాను సూర్యరశ్మిని మానవ సౌభ్రాతృత్వాన్ని సూచిస్తాయి స్వాతంత్ర్య దినమయిన అక్టోబరు 9.1962 నాటికి యీ జెండా సిద్ధమవుతుంది. (ఏ. ఏ ఎస్. ఎస్)

నైరోబీలో వరదలు

నైరోబీ మే 27

నాలో మైదాన ప్రాంతంలో వరదలవల్ల 10000 మంది ప్రజలు క్షామ పరిస్థితులకు గురిఅయ్యే ప్రమాదం ఏర్పడింది. కిసుము పట్టణమన్న బిట్టోరియా సరస్సుపొంగి ఈ వరదలు సంభవించే ప్రమాదం ఏర్పడింది.

వైస్ అడ్మిరల్ కటారి

కొచ్చిన్ నుంచి ఢిల్లీకి రాక

న్యూఢిల్లీ మే 27

భారత నౌకాశాఖ యుద్ధ తంత్ర కార్యాలయాధ్యక్షుడుగా పదవీ విరమణ చేయనున్న వైస్ అడ్మిరల్ ఆర్. డి. కటారి నేటి సాయంత్రం విమానంలో కొచ్చిన్ నుంచి ఇక్కడికి తిరిగి వచ్చారు

రాష్ట్రపతిచే స్వర్గీయ సత్యమూర్తి గృహ సందర్శనం

మదరాసు మే 27

రాష్ట్రపతి రాధాకృష్ణన్ నేడు త్యాగరాయనగర్ లోని స్వర్గీయ ఎస్. సత్యమూర్తి గృహానికి వెళ్ళారు శ్రీమతి సత్యమూర్తితోనూ, స్వర్గీయ సత్యమూర్తి కుమార్తె శ్రీమతి లక్ష్మీకృష్ణమూర్తితోను ఆయన కాసేపు ముచ్చటించారు.

ప్రధానితో కాశ్మీర్ స్పీకర్ ఇష్టాగోష్ఠి

శ్రీనగర్, మే 26

కాశ్మీరు శాసనసభాధ్యక్షులు సర్దార్ హర్బన్స్ సింగ్ ఆజాద్, రాష్ట్రప్రభుత్వ విద్యాపథకాలు శ్రీ కె. జి. సెయ్యిద్దీన్ చమ్మపాహీ అతిథిగృహంలో నేటి ఉదయం ప్రధానమంత్రి నెహ్రూను కలుసుకున్నారు

మదరాసులోని ఒక విద్యార్థి బృందం కూడ ప్రధానమంత్రిని దర్శించారు.

పాక్ - చైనా సరిహద్దు సంప్రతింపులు

వచ్చేనెలలో కరాచీకి

చైనా ప్రతినిధివర్గం రాక

కరాచి మే 27

ఆక్రమిత కాశ్మీర్ ప్రాంతంలో సరిహద్దును గుర్తుపెట్టే విషయంలో పాకిస్తాన్ ప్రభుత్వంతో లాంఛన పూర్వకమైన చర్చలు జరిపే నిమిత్తం, జూన్ నెల రెండవవారంలో, ఒక ఉన్నతాధికార ప్రతినిధి వర్గాన్ని చైనా కరాచీకి పంపనున్నది, కరాచీ పత్రిక మార్నింగ్ న్యూస్, నేడు ఈ వార్తను తెలుపుతూ పెకింగ్ ప్రతినిధి వర్గం కరాచీకి వచ్చేతేదీ వచ్చేవారంలో బహిరంగ తెలియజేయబడవచ్చునని పేర్కొన్నది. సరిహద్దు విషయంలో సంప్రతింపులు జరపడానికి తాము అదేశిస్తున్నట్టుకరాచీ, పికింగ్ ప్రభుత్వాలు గత శివ తేదీన ప్రకటించిన విషయం మా పాఠకులకు విదితమే

నెహ్రూతో బాలలగోష్ఠి

శ్రీనగర్, మే 27

కలకత్తా పాటి యోలాలకు చెందిన 800 మంది బాలబాలికలు నేటి ఉదయం చమ్మపాహీ అతిథి గృహంలో ప్రధాని నెహ్రూను కలుసుకున్నారు ఆతరువాత కాశ్మీర్ ప్రధాని బక్షీగులాం మహమద్ శ్రీ నెహ్రూను కలుసుకుని ఒక అరగంటసేపు ఉన్నారు. శ్రీ నెహ్రూ రేపు ఢిల్లీకి తిరిగి వస్తారు.

'ఇదే నా కడపటి యత్నం'-

జూన్ 15 లోగా లావోస్‌లో మిశ్రమ ప్రభుత్వం ఏర్పడక పోతే పారిస్ తిరిగి వెళతానని ఫోమా హెచ్చరిక

వియంచేన్, మే 27

జూన్ 15వ తేదీలోగా లావోస్‌లో మిశ్రమప్రభుత్వం నెలకొనని పక్షంలో తాను తిరిగి ఫ్రాన్స్‌కు పోగలనని లావోస్ తటస్థ నాయకుడు ప్రిన్స్ సౌవన్న ఫూమా హెచ్చరించినట్లు అంతర్జాతీయ పర్యవేక్షక సంఘాధ్యక్షుడు శ్రీ అవతార్ సింగ్ నేడిక్కడ పేర్కొన్నారు

నిన్నటిరోజు శ్రీ సింగ్ ప్రిన్స్ సౌవన్న ఫూమాను అతని జాన్ షే నివాసంలో సందర్శించారు.

ప్రిన్స్ ఫూమా ప్రకటన లావోస్ భవిష్యత్తుకు సంబంధించి తీవ్ర ఆందోళన కలిగిస్తున్నదని న్యూయార్క్ టైమ్స్ పత్రిక నేడు ఒక వార్తా ప్రచురించింది.

లావోస్‌లో మూడు వర్గాలతో ఏర్పడే మిశ్రమ నాయకత్వానికి ప్రిన్స్ సౌవన్న ఫూమా పేరు ప్రతిపాదించబడినట్లు ఆ పత్రిక పేర్కొనింది

ఈ విభక్త దేశంలో వ్యాపించిన అంతర్యుద్ధాన్ని అరికట్టగల జాతీయ ప్రభుత్వ ఏర్పాటుకు ఇదే తన తుది యత్నమని తటస్థ వర్గ నాయకుడు ప్రిన్స్ సౌవన్న ఫూమా గత శుక్రవారం నాడు బాంబేపద్ద ప్రసంగించారు

రాజుతో సమావేశంజరిపిన అనంతరం జార్స్ మైదానంలో సమావేశం ఏర్పాటుచేయగలనన్నారు. ప్రిన్స్ బెన్ డం, జనరల్ ఫామివోసవాన్ ఉభయులూ తమ కమ్యూనిస్టు వ్యతిరేక సిద్ధాంతానికి తోడ్పాటు లభ్యం చేసుకొనే నిమిత్తం రేపు ఫిలిప్పైన్స్ వెళ్ళనున్నందున సౌవన్న ఫూమా ఏర్పాటుచెయగలనన్న సమావేశం వచ్చేవారం మధ్యభాలంవరకూ జరగకపోవచ్చు.

(ఐ.ఎన్ టి)

గోవాలో ప్రవేశానికి పర్మిట్ల పద్ధతి

వచ్చేనెల 1 నుంచి రద్దు

న్యూఢిల్లీ మే 27

వచ్చేనెల 1వ తేదీ నుంచి గోవా దమ్యా డామన్లలో ప్రవేశానికి పర్మిట్ల పద్ధతిని రద్దు చేయడానికి భారత ప్రభుత్వం నిర్ణయించింది

జూన్ 1వ తేదీనుంచి ఇండియాలోని ఇతర ప్రాంతాలకు చెందినవారు గోవాలో ప్రవేశించడానికి పర్మిట్లు పొందనవసరంలేదని విదేశాంగశాఖ పత్రికా ప్రకటన ఒకటి నేడు తెలియజేసింది

'బంకర్ పథకం' ప్రాతిపదికగా ఇరియన్ సమస్య పరిష్కారం

హాలెండ్ ప్రభుత్వం సమ్మతిస్తున్నట్టు సమితికి నివేదన

దిహెగ్, మే 27

పశ్చిమ న్యూగినీ (ఇరియన్) సమస్యా పరిష్కారానికి బంకర్ పథకాన్ని ప్రాతిపదికగా అంగీకరిస్తున్నట్టు డచ్ ప్రభుత్వం నిన్న ఐక్యరాజ్యసమితికి అధికారికంగా తెలియజేసింది

సమితి ప్రధాన కార్యదర్శి సహాయోద్యోగులలో ప్రధానాధికారి అయిన శ్రీ సి. వి. నరసింహాన్ని సమితిలో హాలెండ్ శాశ్వతప్రతినిధి స్కర్మాన్ నిన్న కలుసుకొని ఈ విషయం తెలిపినట్టు డచ్ ప్రభుత్వ అధికార ప్రతినిధి ప్రకటించారు

గత గురువారంనాడు డచ్ పార్లమెంటులో ప్రధాని జాన్ డిర్క్యో ప్రకటించిన నిర్ణయాన్నే సమితి అధికారులకు నిన్న తెలియజేయటం జరిగినది

బంకర్ పథకం ప్రకారం ఇరియన్ పరిపాలనను తాత్కాలికంగా సమితి కార్యదర్శి నియమించే తటస్థాధికారికి అప్పగించే చేయటం జరుగవలసి ఉన్నది

ఒకటి నుంచి రెండు సంవత్సరాలలోగా ఇరియన్ పరిపాలనాధికారాన్ని పూర్తిగా ఇండోనేషియా పరంచేయటం జరుగుతుంది. స్వయంనిర్ణయ హక్కుతో సహా సమస్త విషయాలలోను ఆ ప్రాంత ప్రజల శ్రేయస్సు రక్షణకై పోలీసులను పొందటం జరుగుతుంది.

ఇండోనేషియా హాలెండ్ దేశాల నడుమ జరిగిన రహస్య సమాలోచనలలో "తృతీయ పక్షంగా" పాల్గొన్న ఎల్స్‌వర్త్ బంకర్ ఇండియాలో మాజీ అమెరికా రాయబారి పేరిట ఈ పథకానికి నామకరణం చేయటం జరిగింది.

పాకిస్తాన్‌లో హిందువులపట్ల విచక్షణాపైఖరి

నిరసిస్తూ జనసంఘం జనరల్ కౌన్సిల్ తీర్మానం

కోట, మే 27

పాకిస్తాన్‌లోఉన్న హిందువులను రెండవరకం పౌరులుగా పరిగణించడమే కాక వారికి ఏ విధమైన హక్కులు లేకుండా చేయుటకు పాకిస్తాన్ ఒక క్రమపద్ధతిలో ప్రయత్నిస్తున్నదని అఖిల భారత జనసంఘం నేడిక్కడ ఆమోదించిన తీర్మానంలో విమర్శించింది

హిందువులకు వ్యతిరేకంగా భారీ ఎత్తున జరుగుతున్న ప్రచారం ఒక పెద్ద కుట్ర అని తీర్మానం పేర్కొనింది. పాకిస్తాన్ డిప్యూటీ హైకమీషనర్లు మాల్దా పర్యటించడం పాక్ ప్రెసిడెంటు, తూర్పు బెంగాల్ గవర్నరు హిందువులపై దుమ్మెత్తిపోయటం తూర్పు బెంగాల్ లోని హిందువులపై దారుణ హింసాకాండ ఈ కుట్రలోని భాగాలేనని తీర్మానంలో విపరించారు పశ్చిమ పాకిస్తాన్ తూర్పు బెంగాల్ పై చెలాయిస్తున్న పెత్తనం పట్ల ప్రజలలో బాటుకున్న అసంతృప్తిని మరుగు పరచడం కాశ్మీరు సమస్య విషయంలో ఇండియాను గోపిగా పేర్కొనడం యీ కలహాలను రేకెత్తించడంలో ప్రధాన ఉద్దేశ్యమని తీర్మానంలో అన్నారు

పాకిస్తాన్ రాజకీయ బంధాలకు ఉభయ దేశాల ప్రజల అభిమతానికి విరుద్ధంగా భారత ఎపాల్ సంబంధాలు విషమించడం పట్ల జనసంఘం తీవ్ర విచారం ప్రకటించింది. నేపాల్ అంతరంగిక వ్యవహారాలలో భారతదేశం జోక్యం చేసుకున్నదని ఆరోపణను ఇండియా ఖండించింది. అయినప్పటికి వారపరులు కొందరు యీ పరిస్థితిని రెచ్చగొట్టి ఉభయదేశాలమధ్య అనుమానాలుఎక్కువకావడానికి ప్రయత్నిస్తున్నారని తీర్మానంలో హెచ్చరించారు (పి. టి. ఐ)

పెకింగ్ హోటల్ సహాయ నిరాకరణ ధోరణి

శ్రీమతి లక్ష్మీమేనన్ ఆరోపణపై మేనేజరు ఆశ్చర్యం

హాంకాంగ్, మే 27

పెకింగ్ హోటల్ జారు తగు సహకార వైఖరిని ప్రదర్శించనందువల్ల భారత రిపబ్లిక్ దినోత్సవం చైనా యాజారు కార్యాలయంలో జరుగవలసివచ్చిందనీ ఇండియా విదేశ వ్యవహారాల స్టేట్ మంత్రి శ్రీమతి లక్ష్మీమేనన్ లోక్‌సభలో చేసిన ఆరోపణపట్ల హోటల్ యజమాని ఆశ్చర్యాన్ని ప్రకటించినట్టు నవ చైనా వార్తా సంస్థ నేడు ప్రకటించింది.

భారత రిపబ్లిక్ దినోత్సవం ప్రతి ఏడూ పెకింగ్ హోటల్ గోల్డెన్ హోటలో, జరిగేది.

బొంబాయి పి. సి. సి. ఉపాధ్యక్ష పదవి

సర్దార్ ప్రతాప్ సింగ్ ఎన్నిక

బొంబాయి, మే 27

బొంబాయి ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడుగా సర్దార్ ప్రతాప్ సింగ్ ఎన్నుకోబడ్డారు. ఇంతకు పూర్వంఉపాధ్యక్షుడుగా ఉన్న శ్రీ ఆర్. యస్ పాండే పార్లమెంటుకు ఎన్నికైన కారణంగా తన పదవికి రాజీనామా చేసినందువల్ల ఉపాధ్యక్ష పదవికి మళ్ళీ ఎన్నిక జరిగింది.

జనరల్ అసెంబ్లీలో మకారియస్ ప్రసంగం

జూన్ 7న

ఐక్యరాజ్య సమితి మే 27

సైప్రస్ ప్రెసిడెంట్ ఆర్చిబిషప్ మకారియస్ జూన్ 7వ తేదీన సమితి జనరల్ అసెంబ్లీ సమావేశంలో ప్రసంగిస్తారు.

పదిరోజుల అమెరికా పర్యటన కార్యక్రమంలో భాగంగా ఆయన సమితి సమావేశంలో ప్రసంగిస్తారని దౌత్యవర్గాలవారు పేర్కొన్నారు.

హార్వర్డ్ విశ్వవిద్యాలయం మకారియస్‌కు గౌరవ విద్యుదాన్ని యిస్తుంది. ఆయన వాషింగ్‌టన్‌లో అధ్యక్షుడు కెన్నెడీని కలుసుకొంటారు. కూడా

ఆర్చిబిషప్ వచ్చే నెల 2వ తేదీ అమెరికా చేరుకుంటారు. (ఎ.పి.)

పాకిస్తాన్ విదేశ విధానాల్లో మార్పు

రావల్పిండిలో ఉన్నతాధికార సమావేశం నిర్ణయాలు

రావల్పిండి మే 27

పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ అధ్యక్షతన సమావేశమైన ఉన్నతాధికార సమావేశంలో పాక్ విదేశ విధానాల్ని గురించి నిర్ణయాలు గైకొనడం జరిగింది

పాకిస్తాన్ విదేశాంగ శాఖ కార్యదర్శి యస్. కె. దహల్వి పైవిషయాన్ని మాత్రం తెలిపి నిర్ణయాలేమిటో తెలుప నిరాకరించారు విదేశ వ్యవహారాల మంత్రితోపాటు మంజూర్ ఖదీర్ విదేశాంగ శాఖ ఉన్నతాధికారులు రక్షణశాఖ కార్యదర్శి యింకా మూడుపైనికశాఖల ఉన్నతాధికారులు సమావేశంలో పాల్గొన్నారట

అగ్ర రాజ్యాల పట్ల పాక్ వైఖరి ఆగ్నేయాసియా రక్షణ కూటమి, నైరుతి ఆసియా రక్షణ కూటమి (సెంటో) తో పాకిస్తాన్ సంబంధాలు చైనాతో సంబంధాలు కాశ్మీర్ విధానం మొదలైన అంశాలపై సమావేశంలో చర్చలు జరిగినాయట

సమావేశంలో పైనికాధికారులు పాల్గొన్నారంటే పాకిస్తాన్ చేసుకొన్న పైనిక సంధుల్ని గురించి కూడా చర్చించి పాలసీ నిర్ణయం చేసినట్టు భావించ వచ్చా అని అడిగిన ప్రశ్నకు సమాధానంగా పాకిస్తాన్ హితానికి సంబంధించిన సమస్యలన్నీ చర్చించడం జరిగిందని దహల్వీ అన్నాడు

చైనా మైత్రి సంధి ఆహ్వానాన్ని గూర్చి కూడా చర్చించారా అని అడిగితే అలాంటిసమాధానమేమీ చెప్పాడు చైనా పాకిస్తాన్‌కు ఆర్థిక సహాయం చేస్తామని చెప్పలేదని దహల్వీఅన్నాడు

అమెరికా కోరికను పురస్కరించుకొని థాయ్‌లెండ్‌కు పాకిస్తాన్ సేనల్ని పంపే విషయం చర్చకు రాలేదని పాకిస్తాన్ అభిప్రాయాలు అమెరికాకు తెలుపడం జరిగిందని చెపుతూ అవేవో తెలుపడానికి మటుకు నిరాకరించాడాయన.

ఆగ్నేయాసియా రక్షణ కూటమి నైరుతి ఆసియా రక్షణ కూటమి గురించి పాకిస్తాన్ వైఖరి మారుతుందా అని ఒక విలేఖరి అడిగిన ప్రశ్నకు సమాధానంగా "మీరు పత్రికలు చదువరా"అని తిరుగు ప్రశ్న వేశాడు. (పాకిస్తాన్ పత్రికలు ఈ సంధులకు వ్యతిరేక ధోరణి కనబరుస్తున్నాయి.)

పాకిస్తాన్‌లో తన అనుయాయులను కలుసుకోవడానికి వ్యయతిన్నిస్తున్న ఫిజీలో గురించి పాక్ ప్రభుత్వం ఇండియాకు ఎమాత్రం చికాకు కలిగించకుండా ఎందుకు జాగ్రతపడుతున్నదని ప్రశ్నించగా వాస్తవాల్ని మరుగు పరచడానికి ఇండియాకు మరొక అవకాశాన్నివ్వకుండా ఉండడానికి మాత్రమే అని సమాధానం చెప్పాడు.

పాకిస్తాన్ సదుద్దేశంతో ఏదైనా చేసినా అది కూడా భారత దేశంలో ఆశ్చర్య కారణ మవుతుంది

కలకత్తా పత్రికలేఖనాశాఖ మార్పిడికి కారణమవుతున్నాయని అలాంటి ప్రకటనలు చెయకుండా భారత ప్రభుత్వం కటు దిట్టాలు చేయాలని పాక్ విదేశాంగ శాఖ కార్యదర్శి దహల్వీ భారత ప్రభుత్వాన్ని కోరాడు. (పి. టి. ఐ

సేనల ఉపసంహరణ చర్చలకు ప్రాతిపదిక

చైనాకు ఇండియా లేఖ

న్యూఢిల్లీ, మే 27

భారత, చైనాలు అడక్ ప్రాంతంలో ఒకరి సరిహద్దు పటాలను అనుసరించి మరొకరు తమ సేనలను ఉపసంహరించే ప్రాతిపదికపై సరిహద్దు సమస్య పరిష్కారానికై సంప్రదింపులు ప్రారంభించడానికి మార్గం ఏర్పడగలదని ఢిల్లీ పెకింగ్ నూతన లేఖలో సూచించింది.

ఈ నెల 14 న ఫ్రెంచి లోక సభలో చెసిన ప్రకటన విధంగా గత మాసం చైనా పంపిన లేఖను పైవిధంగా భారత ప్రభుత్వం సమాధానం పంపింది,

ఈ సమాధానంలో భారత ప్రభుత్వం పేర్కొన్న అంశాలపై ఈ నెల 14 న లోక సభలో ప్రధాని తమ ప్రసంగంలో వక్కాణించిన విషయం పాఠకులకు విదితమే [పి.టి.ఐ]

పోర్చుగల్ వలసల పరిశీలనసంఘం

అంగోలా పర్యటించే అవకాశం

సమిల, మే 27

పోర్చుగీసు వలసల పరిశీలన పై సమితివారు పంపిన సంఘానికి అంగోలా వర్యటన జరిపటానికి అనుమతి ఆహ్వానించ మాచనలు కనుపిస్తున్నవని ఒక అధికార ప్రతినిధి నిన్న రాత్రి తెలియజేసారు. (ఎ ఫి)

తాజావార్తలు

కరాచి మే 27

కాశ్మీర్ సమస్యపై భద్రతామండలి చర్చ వచ్చే నెల 11 న ప్రారంభించాలని శాశ్వత సభ్య త్వం లేని ఐదు రాజ్యాలు సూచించినట్లు తెలుస్తున్నది.

* * *

వాషింగ్టన్, మే 27

ఫిలిపిక్ లోని క్రిస్మస్ దీవి సమీపంలో అమెరికా 14 వ అణ్వస్త్ర పాటన పరీక్షను నేడు జరిపింది. (ఎ. ఎస్. పి.)

ప్రేమకోసం అమ్మాయి ఆత్మబలి

హైదరాబాద్, మే 27

తన ప్రేమికలావం విషయంలో తల్లి మందలించినందుకని బాలుషా ప్రాంతంలోని తన గృహంలో ఒక 14 ఏళ్ళ అమ్మాయి ఆత్మహత్య చేసుకున్నది పోలీసుల కథనాన్నిబట్టి ఈవివాదోదాంతాన్ని గురించి ఈ క్రింది వివరాలు తెలుస్తున్నవి. ఈ అమ్మాయి పేరు నఫీజున్నీసాబేగం. మే 26వ తేదీన విషం పుచ్చుకుని ఈ అమ్మాయి ఆత్మహత్య చేసుకున్నది అంత కితం రోజున ఈ అమ్మాయి తన ప్రియునితో మాట్లాడుతూ ఉండగా ఈ ధోరణి బాగాలేదని తల్లి గట్టిగా మందలించిందట ఆతరువాత ఈ అమ్మాయి విషం త్రాగింది, ఉస్మానియా ఆస్పత్రికి తీసుకునివెళుతూ ఉండగా మరణించడం జరిగింది బేగం బజారు పోలీసు స్టేషన్ పోలీసులు శవాన్ని స్వాధీనం చేసుకుని పరిశీలిస్తున్నారు చేసారు ఆతరువాత ఈ అమ్మాయి తల్లి తన కుమార్తె మృతికి ఎవరూ బాధ్యులుకారని, పోలీస్ కమిషనర్‌కు ఒక పిటిషన్ దాఖలు చేసుకున్నది.

ఈలోగా శవపరీక్ష పర్యవసాన పూర్తి అయినది ఆతరువాత వచ్చాత్తాప్తురాలైన తల్లికి కుమార్తె శవంఅందజేసారు

దేశ పురోగతికి మత్స్యపరిశ్రమ అభివృద్ధి అవసరం

:(ద):

అధికారుల సమావేశంలో మంత్రి ప్రకటన

హైదరాబాద్, మార్చి 27

ఆంధ్రప్రదేశ్ మత్స్యశాఖామంత్రి శ్రీ యం. వళ్ళంరాజు నిన్న ఇక్కడ మట్లాడుతూ దేశాభివృద్ధి పథకంలో మత్స్యపరిశ్రమ చాలా ముఖ్యమైన భాగమని నిర్వహించాల్సి ఉన్నదని అన్నారు.

మత్స్యశాఖాధికారుల రెండురోజుల కాన్ఫరెన్సుకు ప్రారంభోత్సవం చేసూ శ్రీ వళ్ళంరాజు ప్రజలకు ఎక్కువగాను మంచి చేపలను అందజేసేందుకు కృషులలో పెట్టు పథకాలను విజయవంతంగా నిర్వహించుటకు గట్టిగా ప్రయత్నించాలని అధికారులనుకోరారు. మత్స్య వృద్ధివల్ల ప్రభుత్వ కొక్కసానికి కూడ ఎక్కువధనం దొరుకుతుంది.

మత్స్యశాఖా డైరెక్టరు శ్రీ జి. వి. యస్. మణి మత్స్య పరిశ్రమాభివృద్ధికి సంబంధించిన వివిధ విషయాలను వివరించారు.

మత్స్యాభివృద్ధి బోర్డు నియామకం పరిశ్రమలో యాంత్రిక పథకాలు చేపట్ట డానికి సర్వేయులనిర్వహణ కొన్ని ప్రత్యేకప్రాంతాల్లో పిచరీస్ ఎక్స్టెన్షన్ అధికారుల నియామకం మున్నగు విషయాలు సమావేశంలో చర్చించబడ్డవి.

విదేశ మారక ద్రవ్యం కొరతే మత్స్య పరిశ్రమ అభివృద్ధికి ఆటంకం

రాష్ట్రంలో మత్స్య పరిశ్రమకువిదేశ ద్రవ్య మారకం గొప్ప ప్రతిబంధకంగా తయారైంది చేపల పడవలకు డీసెల్ ఇంజన్లు, వలలు తయారు చేసేందుకు సింథెటిక్ స్టైపర్ సరఫరా లేకపోవడంతోమత్స్యపరిశ్రమాభివృద్ధికిఆటంకం ఏర్పడింది.

మత్స్య శాఖ డైరెక్టర్ జాన్ జాన్ సమావేశంలో ప్రసంగిస్తూ పై విషయాలను తెలియ జేశారు.

అడవులు మత్స్య పరిశ్రమ, పశుపోషణ శాఖామంత్రి శ్రీ యం. వళ్ళంరాజు సమావేశాన్ని ప్రారంభిస్తూ దేశ అభివృద్ధి తంగంలో మత్స్య పరిశ్రమ ప్రాముఖ్యతను వళ్ళాడించారు వివిధ అభివృద్ధి పథకాల విజయానికి కష్టించి పనిచేయవలసిందిగా అధికారులను ఉద్బోధించారు.

మత్స్యపరిశ్రమాభివృద్ధికై మూడవ ప్రణాళికా క్రింద రాష్ట్రానికి ఒకకోటి, పదిహేను లక్షలు మాత్రమే కేటాయించారని ఈ మొత్తాన్ని కనీసం రెట్టింపు చేయాలని డైరెక్టర్ చెప్పారు.

ఈ సమావేశానికి రాష్ట్రంలో మత్స్యశాఖాధికారులేకాక వ్యయసాయం పంచాయితీ రాజ్యం, రవాణాశాఖలు పారిశ్రామిక సంక్షేమం సహకార శాఖాధికారులుకూడా హాజరైనారు.

(పి.టి.ఐ.)

సోషలిస్టుపార్టి అభిమానులకు రబిరాయ్ విజ్ఞప్తి

హైదరాబాదు, మే 26

గతంలో సోషలిస్టు ఉద్యమంతో సంబంధం గల్గిన స్నేహితులు "పోయిన ఎన్నికలలో సోషలిస్టు పార్టీ అభ్యర్థులుగా ఉన్నవారు మరియు జాతీయ లేక రాష్ట్ర కమిటీల సభ్యులతోకూడిన సమావేశంలో పాల్గొనవలసిందని సోషలిస్టుపార్టీ జనరల్ సెక్రటరీ శ్రీ రబిరాయ్ తెలుపుతున్నారు. ఈ సమావేశం గోరఖ్‌పూరులో జూన్ 11నుండి 15 తేదుల్లో ఏర్పాటైంది.

సోషలిస్టుపార్టీని దేశంలో సామాజిక ఆర్థిక విప్లవాని కనువైన సాధనంగా మార్చుటకు మార్గాలను కనిపెట్టుటే ఈసమావేశపు ఉద్దేశ్యమని శ్రీ రాయ్ గారు తమప్రకటనలో అన్నారు.

(పి. టి. ఐ)

రాజేంద్రప్రసాద్‌కు పాట్నా ప్రజల ఘన స్వాగతంపై చిత్రం

బొంబాయి, మే 27

ఈనెల25 వ తేదీన విడుదల అయిన భారతీయ వార్తా చిత్రంలో రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ రాష్ట్రపతి భవనంలో వారానికి రెండు సార్లు కలుసుకొనే సన్నివేశాలకు ప్రాధాన్యం ఇచ్చారు డాక్టర్ రాజేంద్రప్రసాద్ పదవీ విరమణ అనంతరం పాట్నాకు తిరిగి వచ్చినప్పుడు ప్రజలు ఇచ్చిన ఘన స్వాగతం శాలూకు దృశ్యాలు కూడా ఇందులో చేర్చారు

మహారాష్ట్రలో కొయినా ప్రాజెక్టు ప్రారంభోత్సవం పూర్యుగీసు జైళ్లలో బందులాలం మగ్గి గోవా దేశభక్తులు మాతృదేశానికి తిరిగి రావడం హైదరాబాదులోని రేడియమ్ కాన్సర్ ఆసుపత్రికి కోలంబో ప్రణాళిక క్రింద కెనడా కాబాలు చికిత్సాలయ యూనిట్ బహుకారణ వంటి అనేక కీలకమైన అంశాలు రూపొందటంలో ఉన్నాయి.

భద్రతా సంఘం కాశ్మీరుపై జరిపిన చర్చలు, అందులో ప్రసంగించిన భారత రక్షణ మంత్రి శ్రీ కృష్ణ మేనన్ ఉపన్యాస భాగాలుకూడా వార్తా చిత్రంలో చేర్చారు.

ప్రపంచ యువజనోత్సవాలు

హైదరాబాదు, మే 27

జూలై మాసంలో హెల్సింకీలోజరుగబోయే ఎనిమిదవ ప్రపంచయువజనోత్సవాల సందర్భంగా జూన్ మూడవ తేదీ నుండి యువకుల విద్యార్థుల ఉత్సవాలు ఇక్కడ జరుగనున్నవి.

సినియాసన్ పత్రికా సంపాదకులు శ్రీ అవిదలీఖాన్ అధ్యక్షతలో ఉత్సవాల సన్నాహాకం సంఘం కార్యక్రమానికి తుది స్వరూపమిచ్చేందుకు సమావేశమైంది.

విద్యార్థుల్లోనూ యువకుల్లోనూ, నృత్యం, సంగీతం, నాటకం ఆటలు, ఫోటోగ్రాఫీ చిత్రకళ వీనిని గూర్చి జూన్ 3 నుండి 12 వరకు పోటీలు జరుపుటకు కమిటీ నిశ్చయించింది జూన్ 17 నాడు పైనలు పోటీలు తిరిగి ఆనాడే బహుమతులు పంచబడతాయి.

పి టి.ఐ

ఐ. యస్. టి. యు. సి. ఆంధ్రశాఖ సమావేశం

రాజమండ్రి, మే 27

ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ ఆంధ్రశాఖ సాధారణసమావేశం రాజమండ్రిలో యీ నెల 21 వ తేదీన జరిగింది. టౌన్ హాలులో జరిగిన యీ సభకు శ్రీ ఎం. వి సోమసుందరం అధ్యక్షత వహించారు.

అన్ని జిల్లాలనుండి సుమారు రెండు వందలమంది ప్రతినిధులు హాజరయ్యారు శ్రీయుతులు ఉమ్మారంగారెడ్డి, గుంటూరు. పి.ఎం. నాయుడు వైజాక్ కె. వెంకటస్వామి, చిలకలూరుపేట వి. వి. సుబ్బారావు కార్యదర్శి. కె. వీరయ్య తెనాలి ఎం. సత్యం విజయనగరం కె. రామారావు మహ్మద్ గౌస్ షేక్ హుస్సేన్, పి సోమసుందరం. నెల్లూరు, గుంటూరు.కృష్ణాజిల్లాలనుంచి పలువురు యీ సభలో పాల్గొన్నారు

శ్రీ పి వీరభద్రరావు, రాజమండ్రి పతాకోత్సవం చేశారు. కార్యనిర్వాహకవర్గం సమావేశమై కొన్ని తీర్మానాలుచేసింది

కలకత్తాలో జూన్ నెల 9 10 11 తేదీలలో జరుగబోవు జనరల్ కౌన్సిలు సమావేశానికి హాజరవడానికి యీ దిగువ వార్ని ఎన్నుకున్నారు!

శ్రీయుతులు జి జగన్నాథరావు వి వి సుబ్బారావు తమ్మారంగారెడ్డి, కె. వెంకటస్వామి. పి మనభాలనాయుడు కె హనుమంతప్ప జి వి. ఆంజనేయశర్మ ఎం వి సోమసుందరం, ఎం. సత్యం, శ్రీమతి ఆర్. మాంచారమ్.

యూనియన్ అధ్యక్షులు శ్రీ వి. జగన్నాథరావు అని వార్యమైన కారణాలవలన సభకు రాజాలనందున కార్యనిర్వాహకవర్గ ఎన్నికలు హాయిదాబాద్ యి శ్రీ జగన్నాథరావుతో సంప్రదించినమీదట యీ నెలాఖరున మీటింగు విజయవాడలో జరుగవచ్చు

యూనియన్ ఆంధ్రశాఖ నిర్వహించిన కార్యకలాపాలను కార్యదర్శి శ్రీ వి. వి సుబ్బారావు చదివారు. వివిధ పారిశ్రామిక సంస్థలలో అనేక యూనియన్ శాఖలను ప్రవేశపెట్టింది.రాయలసీమ ప్రభుత్వరంగాలలోకూడ యూనియన్‌లు వున్నారు.

పేపరు సిరమిక్ వ్యాక్టరీలు పబ్లిక్ వర్క్సుపాపులు జాతీయం చేయబడిన రోడు ట్రాన్స్‌పోర్టు, మునిసిపాలిటీలు స్థానికసంస్థలు, విద్యుచ్ఛక్తి మున్నగు ముఖ్యమైనవాటిలో తగు ప్రాతినిధ్యం యూనియన్ వాదించింది.

జనవరినాడు ఎగాకు పత్రికా మున్నగువాటి యూనియన్‌లు అనుబంధశాఖలుగా యిందు వున్నాయి పెనుకటికన్న యిప్పుడు సభ్యత్వం 19 160 పెరిగింది ముత్తంసభ్యులు 4,89 00

బట్టలు, వార. చక్కెర, సిమెంటు రేవులు నంబల్లో యూనియన్ అధికృత వుండాలని పొగాకు, టూన్ పోర్టు ప్రభుత్వపేటువంతల్లో సమానమైన సభ్యత్వం వుండాలని. పేపరు సిరమిక్ ఫ్యాక్టరీలు పబ్లిక్ వర్క్సుపాపులు. మునిసిపాలిటీలు స్థానికసంస్థలో ప్రాతినిధ్యం ఎక్కువగావుండాలని యూ నియన్ కోరుతుంది.

యూనియన్ యింతవరకూ వద్దెనిమిది పారిశ్రామిక సంస్థల తగాయిదా పరిష్కారాలు లేదుకోర్టులో అనేకమైన కేసులు మూడు నిరసనవ్రతాలు జాలుగు సమ్మెలు నిర్వహించడంలో జయంపొందింది.

యూనియన్ లోనిసభ్యులందరూకాంగ్రెసువారే అవడంవలన మొన్నటి సాధారణ ఎన్నికల్లో కాంగ్రెసు సభ్యుల్నే బలపరచింది. పారిశ్రామిక కేంద్రంలో యూనియన్ నాయకులు పిస్పింది పనోకారాలతో ఎన్నికలలో కాంగ్రెసుఅభ్యర్థులే గెలవడం జరిగింది.

ఈ దిగువ తీర్మానాలు గా వింపబడ్డాయి—

గ్రామాలలో వ్యవసాయాభివృద్ధి కార్యక్రమాలను జాగ్రత్తగా ప్రవేశపెట్టి తగు దోహదం యివ్వాలని వనికార్మికులకు కుటుంబ పోషణార్థమై యింత అనే రాబడిని నిర్ణయించి ఆ ప్రచారంసాధించుకునేటట్టుచేయాలని కాని ప్రభుత్వరంగంలో పనిచేస్తున్న వారికి అంతమాత్రం రావటంలేదని యీ విషయంలో గట్టి ప్రయత్నంచేయాలని ధరలు విపరీతంగా పెరిగిపోతున్న దినాలలో జీతాలు, భత్యాలు పెంచాలని కార్మిక సంక్షేమపథకాలు కార్మికులకు పనుయుక్తంగా వుండాలని పై విషయాలలో ప్రభుత్వం తగు శ్రద్ధ తీసుకోవలసిందని తీర్మానాలు గావించారు. ఇంకా- సహకారసంస్థల్లోని అనధికార సిబ్బంది జీతాలవిషయంలో ఒక కమిటీనివేయాలని

సిగరేట్లు, పొగాకు పారిశ్రామికుల జీతాల విషయంలో బోర్డు చూపుతున్న విధానంపట్ల ప్రెస్సుపనివారల జీతాల విషయానికి ఒక కమిటీని వేయవలసిందని ప్రభుత్వాన్ని యూ నియన్ కోరారు

ఆనం విద్యుచ్ఛక్తి సంస్థలమంచి కొందరు పనివాళ్లను తీసివేయడంవలన వారికి నిస్సహాయత కలిగిందని ప్రభుత్వం శాఖవారిని తిరిగి చేర్చుకోవలసిందని విద్యుచ్ఛక్తి పనివారలను తీసివేయడం విషయంలో ప్రభుత్వ చీఫ్ ఇంజనీరును సంప్రదించవలసిందని వారి విషయంలో త్రిపక్ష కమిటీకి తెలియజేయవలసిందని యూనియన్ కోరుతోంది.

మోటారు లారీపనివారలకు జీతాల విషయంలో కొత్తగావచ్చిన విధానాన్ని అమలువరచవలసిందని యూ నియన్ ప్రభుత్వాన్ని కోరారు.

పత్రికా పరిశ్రమలో విభేదాల పరిష్కారం

:(ం):

ప్రత్యక్ష సంప్రదింపులే సముచిత మార్గమని శ్రీ బెనర్జీ సూచన

కలకత్తా, మే 27

వార్తాపత్రిక పరిశ్రమలోని రెండు విభాగాల మధ్య ఉత్పన్నమయే విభేదాల పరిష్కారానికి వృత్తికి సంబంధించిన విషయాలలో అనుసరించవలసిన విధానాలను సృజించి అమలుపరచడానికి యజమానులు తమ వర్కింగ్ జర్నలిస్టులతో కూడిన ఒక ద్విపక్ష సంఘాన్ని నియమించాలని భారత వర్కింగ్ జర్నలిస్ట్ సమాఖ్య అధ్యక్షుడు శ్రీ అదీర్ బెనర్జీ నేడు సూచించారు.

వృత్తికి సంబంధించిన వివాదాలు కాని జర్నలిస్టులకు విడి విడిగానూ సమిష్టిగానూ ఉన్న ఇబ్బందులను కాని సాధ్యమైనంత వరకూ ప్రత్యేక సంప్రదింపుల ద్వారా పరిష్కరించుకోవాలని సమాఖ్య వాంఛిస్తున్నదనిసమాఖ్య దశమ వార్షిక సమావేశానికి అధ్యక్షత వహిస్తూ ఉద్ఘాటించారు

స్వేచ్ఛాయుత పత్రికా రంగంలో సత్సంప్రదాయాలు నెలకొల్పే ఉమ్మడి బాధ్యతలో యజమానులు సమాఖ్యతో సహకరించాలని శ్రీ బెనర్జీ విజ్ఞప్తి చేశారు

కొన్ని విషయాలలో పత్రికా స్వాతంత్ర్యానికి అవధులను నిర్ణయించడమే అవసరమైతే చట్ట రూపంలో అంతలను క్రోడీకరించాలని, శ్రీ బెనర్జీ అన్నారు

శైశవత సమావేశం పాధించిన సత్ఫలితాలను ప్రస్తావిస్తూ పత్రికల యజమానుల సంఘం జర్నలిస్టుల సమాఖ్య మధ్య పరస్పర అవగాహన సాధనకు ప్రస్తుత సంప్రదింపులు ద్వారా మార్గం సుగమం కాగలదనే ఆశాభావాన్ని శ్రీ బెనర్జీ వ్యక్తంచేశారు.

(పి. టి. ఐ.)

గ్రామ సభా సమావేశం

హైదరాబాద్, మే 27

విశాఖపట్నం జిల్లాలోని పూడూరు అనే గ్రామంలో మే 21వాడు గ్రామ సభాసమావేశం శ్రీ పి. పెంచ్.చంద్రప్ప సర్పంచి అధ్యక్షతలో జరిగింది.

విశాఖపట్నం జిల్లా అధ్యక్షుడు శ్రీ ఎం. వీరమల్లప్ప మాట్లాడుతూ అన్ని గ్రామాలూ సమానంగా అభివృద్ధిని చెందు కార్యక్రమంలో వ్యక్తి పాల్గొనాలని అన్నారు సమితి ఉపాధ్యక్షుడు శ్రీ పి. లింగారెడ్డిగారు మాట్లాడారు సమాజాభివృద్ధి పథకాన్ని గూర్చిన ఒక చిత్రపటం ప్రదర్శింపబడ్డది.

(ఎ. ఎస్. ఎస్)

అదిలాబాదు సర్కిల్ లో సహకార సంస్థల నిర్వహణ

అదిలాబాదు, మే 27

అదిలాబాదు సర్కిల్ లో అదిలాబాద్, ఉట్ నూరె లోక్ నిర్మల్, ముడ్ హోలీ అనే అయిదు శాలూకాలున్నాయి అందు 728 సహకార సంస్థలున్నాయి.

1960-61 సంవత్సరంలో యాభై ఎనిమిది కొత్త సంస్థలు రిజిస్టరు అయ్యాయి. ఒకక్ఆపరేటివ్ బ్యాంకులు బ్యాంకు పాలుగు రూరల్ బ్యాంకులు ఒకటి పెద్దఎత్తున అప్పులిస్తే పొనైటీ నలభైతొమ్మిది బహుళార్థ సాధక సహకార సంస్థలు మూడువందల రెండు వ్యవసాయ అప్పులిచ్చే సంస్థలు రెండు పరిశ్రమలిరాండు. మార్కెటింగు సంస్థలు పదమూడు కాటి పనివారల సంస్థలు మూడు జాయింటు సేద్యసంస్థలు ఒక జూనియర్ అప్పచ్చేసంస్థ ఒక ఉచితవడ్డీసంస్థ ఒక చేనేతవారి సంస్థ అయిదు ఆటవిక సంస్థలు ఒక సహకార సొసైటీలు ఒక పల్లెవాళ్ళ సంస్థ గలవు

జూన్ నెల 1961 వరకూ మూడు వందల గ్రామాలకుపైగా సహకార సంస్థ వుద్యమం అమలు పెట్టబడింది. అదిలాబాదు సహకార బ్యాంకు కేంద్రజిల్లా బ్యాంకు పండ్సునుండి ఎపెక్సు సహకార బ్యాంకు వారివద్ద రు 23 59,230/-లు అప్పుతీసుకొని రు 13 36,216/-లు ఉరిగి యిచ్చి వేసింది.

అందు 19 61 619/-లు సంస్థల సభ్యులకు యివ్వబడింది జూన్ నెలాఖరుకు 209 వ్యవసాయ సంస్థలు గలవు

రు 11,39 715/-లు సంస్థ సభ్యులకు అప్పుగా యివ్వబడింది

(ఎ ఎస్ ఎస్)

స్వేచ్ఛాపత్రికారంగానికి గుర్తింపు

శ్రీ ఎ కె సేన్ హెచ్చరిక

కలకత్తా, మే, 27

స్వతంత్రమైన పత్రికా రంగానికి గుర్తింపిచ్చే బాధ్యత ప్రభుత్వరంగమని భారత్ వర్కింగ్ జర్నలిస్టు సంఘాల సమాఖ్య పదవ వార్షిక సమావేశాల ప్రారంభోత్సవం చేస్తూ కేంద్రసమాచార శాఖా మంత్రి శ్రీ ఎ. కె. సేన్ నేడిక్కడ హెచ్చరించారు

ప్రజాస్వామ్యానికి స్వతంత్రమైన పత్రికా రంగం నిలుగుమ్మలుగా అయన అభివర్ణించారు. (పి టి ఐ.)

వచ్చేనెల ఒకటిన జాతీయసమైక్యత సమితి సమావేశం

సభ్యులకు ఆహ్వానాలు

న్యూఢిల్లీ మే 27

జాతీయ సమైక్యతకుసంబంధించిన విషయాలను సమీక్షించి సిఫారుసులు చేసేందుకు 1962 జూన్ 1 3 తేదీలలో న్యూఢిల్లీలో జరిగే సమావేశానికి హాజరు కావలసిందని తమకూ జాతీయ సమైక్యతా సమితిసభ్యులకు ఆహ్వానాలు పంపారు.

ప్రధానమంత్రి శ్రీ జవహర్ లాల్ నెహ్రూ యీ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు

దేశీయాంగమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి కాక క్రింద వారు యీ సమావేశానికి ఆహ్వానించబడ్డారు

రాష్ట్రాల ముఖ్య మంత్రులయిన శ్రీ గులామ్ మహమ్మద్ బక్షీ, జమ్మూ కశ్మీరు పశ్చిమ బెంగాలు, శ్రీ కె కామరాజ్ మద్రాసు శ్రీ వై బి. చవాన్. మహారాష్ట్ర డాక్టర్ దివరాజ్ మెహతా గుజరాత్ శ్రీ బి. ఆర్. మంట్లాయ్ మధ్యప్రదేశ్. శ్రీ ప్రతాప్ సింగ్, కైరాన్. పంజాబు, శ్రీ సి బి గుప్తా ఉత్తరప్రదేశ్. శ్రీ బిష్ణూరాయ్ నిరోరు, శ్రీ మోహన్ లాల్ సుఖాడియా రాజస్థాన్ శ్రీ యస్. నజీవరెడ్డి ఆంధ్రప్రదేశ్ శ్రీ ఎస్. ఆర్. కంఠి మైసూరు శ్రీ పట్టం థాను పిళ్ళై కేరళ, శ్రీ బి. పి. జాబిలీ అస్సాం, శ్రీ బి. విట్నాయర్ ఒరిస్సా

పార్లమెంటులో ప్రాతినిధ్యంగల రాజకీయ పక్షాల పడుగురు నాయకులు అయిన శ్రీయుతులు సాదికాలీ గంగా శరణ్ సిన్హా ఎస్. ఎ డాంగే కె ఎమ్ మున్షీ ఎ బి వాజపాయ్, జైపాల్ సింగ్, ఎస్ కె పాటిల్.

భారత జాతీయ కాంగ్రెసు జాతీయ సమైక్యతా సంఘం అధ్యక్షులయిన శ్రీమతి ఇందిరాగాంధి

విశ్వవిద్యాలయ గ్రాంటుల సంఘ అధ్యక్షులయిన శ్రీ డాక్టర్ డి. ఎస్ కొఠారీ

ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ హెచ్. కె ఫిషా ప్రొఫెసర్ ఎమ్. మజీద్.

ప్రధానమంత్రి నియమించినవ్యక్తులు శ్రీ ఆశోక్ మెహతా శ్రీ పి. వి రామస్వామి అయ్యర్ శ్రీ జయప్రకాశ్ నారాయణ్, డాక్టర్ సంపూర్ణానంద్ శ్రీ పి డి. దేశ్‌ముఖ్ శ్రీ ప్రాంత్ బంగోలీ కాకా కాలేల్కర్ సింగ్.

అల్ప సంఖ్యాక జాతివర్గాల కమిషనర్లు శ్రీ వి. మాలిక్.

షెడ్యూల్డు కులాల షెడ్యూల్డు తెగల కమిషనరు శ్రీ ఆర్. కె. తంజా.

ఇంగ్లీషుకు ప్రస్తుత ప్రతిపత్తి కొనసాగింపు

:(ం):

పార్లమెంటు వచ్చే సమావేశంలో బిల్లు ప్రవేశపెట్టాలని ప్రభుత్వ సంకల్పం

వార్ధా మే 27

ఇంగ్లీషు భాషను ఇప్పటిలాగే ఉంచడానికి వచ్చే పార్లమెంటు సమావేశంలో ఒక బిల్లును ప్రవేశపెట్టాలని ప్రభుత్వం సంకల్పిస్తున్నట్లు కేంద్ర హోం మంత్రి శ్రీలాల్‌బహదుర్ శాస్త్రి ఇవాళ ఇక్కడ ప్రకటించారు హిందీయేతర ప్రాంతాల వారికి అన్యాయం చేయటం లేదని ఈచర్య ద్వారా హామీ లభించగలదు అని ఆయన అన్నారు

రాష్ట్రభాషా ప్రచారసమితి రజతోత్సవ సభలను ప్రారంభిస్తూ శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ఇంకా ఇలా అన్నారు

"దేశంలో అధికసంఖ్యలో యువకులకు అవసరమైన మేరకు హిందీ భాషాజ్ఞానం కలిగేవరకు ఇంగ్లీషులోనే వ్యవహారాలు కొనసాగడంఅనివార్యం"

"ఈనాడు భాషా సమస్య ప్రజలలో వైమానస్యాలకు దారి తీస్తున్నది గత రెండు మూడేళ్ళలో వైషమ్యం మరి పెరిగిపోయింది. ప్రతివ్యక్తికన మాతృభాషపట్ల అభిమానం కలిగిదాని అభివృద్ధి కోరడం స్వాభావికమే తూర్పు బెంగాల్ లో అధికార భాష ఉర్దూ ఇనప్పటికీ తమకులాల్ని లెక్కచేయకుండా అక్కడి ప్రజలు బెంగాలీ భాషను ప్రాంతీయభాషగా చేయాలని ఆందోళన సాగిస్తున్నారు.

ప్రాంతీయ భాషల అభివృద్ధి వాటి ద్వారా విద్యాబోధన గురించి చెబుతూ ప్రాంతీయ భాషలతోపాటు దేశమంతట మాట్లాడి అర్థంచేసుకొనే భాష ఒకటి ఉండాలని అదిలేకపోతే జాతీయ సమైక్యత ఉండజాలదని శ్రీ శాస్త్రి అన్నారు.

శ్రీ సి. రాజగోపాలాచారి కూడా హిందీని వ్యతిరేకించలేదు ఆయన చెప్పిందల్లా అధికారయుతంగా హిందీని ప్రజలపైన రుద్దకూడదనే ప్రజలు హిందీ భాషను నేర్చుకోవడానికి ఎక్కువవ్యవధి నివ్వాలని ఆయన కోరారు

"హిందీ నేర్చుకోవడమా మానడమా అన్నది ప్రధాన సమస్యకాదు. భాషపేర జాతీయఐక్యతకే ముప్పుతాట్లు జేయటం ఈనాడుజరుగుతున్నది.కాబట్టి జాగరూకత వహించడం అవసరం

ప్రాంతీయ భాషలను విశ్వవిద్యాలయాలలో బోధనా భాషలుగాచేస్తే రాష్ట్రాలమధ్యఉత్తర ప్రత్యుత్తరాలు తంతి తపాలాలకు ఇబ్బందులు కలుగుతాయి అందువేతనే అత్యధికులు హిందీ నేర్చుకోవడాన్ని ఇంగ్లీషు మయభాషగా ఉంచటం అవసరం.

హిందీ వ్యతిరేకతతో పాటు ఒకే రాష్ట్రంలో ప్రాంతీయ భాషాప్రయోగంలో కూడా మాండలికంగా వివాదాలున్నాయి. కాబట్టి హిందీ అన్ని ప్రాంతాలలోను అధికారభాషగాఅగిగినే స్థాయికి వచ్చేలాక ఇంగ్లీషు ఉపయోగం తప్పదు"

అంతమాత్రాన ఇంగ్లీషు భారత జాతీయభాషగా మాత్రం ఎప్పుడూ కాజాలదని తమ విశ్వాసాన్ని తెలిపారు శ్రీ శాస్త్రి

ప్రతిరాష్ట్రంలో హిందీ నిర్మాణ దృష్టిలో ప్రచారం కావాలని ఆ పని ఒక దిశగా కొనసాగాలని శ్రీ శాస్త్రి అన్నారు.

అస్సాం, ఒరిస్సా, కేరళ, మైసూరు ఆంధ్రరాష్ట్రాలు హిందీ ప్రచారానికై అధిక సౌకర్యాల్ని కోరగా అందుకు ప్రయత్నాలు జరుగుతున్నవని తెలుపుతూ హిందీ భాషను ఇంకా సులభం చేసి ప్రాంతీయ భాషలకన్నిటికీ హిందీలిపిని ఉపయోగించాలని ఆతమన సూచించారు.

హిందీ అభివృద్ధి స్కీములు అమలు పరచబడింది లేనిదీ పరిశీలించడానికి త్వరలో కొందరధికారులను నియమిస్తానని కూడా ఆయన ప్రకటించారు వచ్చే 15 సంవత్సరాల్లో హిందీ నేటికంటే ఉత్తమ స్థాయిని చేరుకొంటుందని తన ఆశాభావాన్ని ప్రకటించారు. శ్రీ శాస్త్రి.

పథకాలకు స్వాగతాధ్యక్షుడుగా ఉన్న మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై. బి. చవాన్ శ్రీ శాస్త్రి, దేశపలుమూలలనుండి పథకం హాజరైన 800 మంది ప్రతినిధులకు స్వాగతంతెలుపుతూ ప్రాంతీయ భాషలు. హిందీ, ఇంగ్లీషు పరస్పర ఘర్షణ లేకుండా దేని స్థానంలో అది ఉండవచ్చునని అన్నారు.

ప్రాంతీయ భాషలు రాష్ట్రస్థాయిలో బోధనా భాషలుగాను హిందీ అంతరాష్ట్ర ఉత్తర ప్రత్యుత్తరాలు నెరపటానికిని ఇంగ్లీషును అంతర్జాతీయ అవసరాలకు ఇవయోగించుకొనవచ్చునని శ్రీ చవాన్ సూచించారు.

వైజ్ఞానిక సాంకేతిక సాహిత్యం ఇంగ్లీషులోనే ఉంది కాబట్టి ఇంగ్లీషు మనం తీసివేయలేమని ఇంగ్లీషును అట్లే ఉంచడం ఆ దృష్ట్యా అవసరమని ఆయన అన్నారు. అంటే ఇంగ్లీషు భాషనుజాతీయభాష స్థానంలో ఉంచాలనికాదు మనదేశ భాషలో ఇంగ్లీషు ఒకటిగా వుండాలని మాత్రమే భావం కూడా అని శ్రీ చవాన్ అన్నారు.

శ్రీ చవాన్ రాష్ట్ర భాషాప్రచార సమితి కార్యక్రమాన్ని గూర్చి తెలుపుతూ 1960 సంవత్సరం వరకు 12 వివిధ తరగతులలో పరీక్షలు నిర్వహించిందని దేశం మొత్తంలోఉన్న 8015 కేంద్రాల్లో 24 41 521 మంది అభ్యర్థులు పరీక్షలకు కూర్చున్నారనీ సమితి పేర్కొనదగిన సౌకర్యాల వల్ల పాలీనా రెండు లక్షలమంది విద్యార్థులు ప్రయోజనాలు పొందుతున్నారని అన్నారు.

సభలకు పారంభం కావడానికిముందు శ్రీ లాల్ బహదూర్ శాస్త్రిసభాకార్యాలయ ఆవరణలో గాంధీ కంచు విగ్రహాన్ని ఆవిష్కరించారు. అఖిలభారత రాష్ట్రభాషాప్రచారసమితి అధ్యక్షుడు డాక్టరు రాజేంద్రప్రసాద్ హిందీకి ఇంగ్లీషు నుండే ప్రమాదమున్నదని హిందీ అభివృద్ధికి విశేషకృషిసాగాలని అన్నారు

నేటి వాతావరణం హిందీవ్యాప్తికి అనుకూలంగా ఉన్నాతనన్నా హిందీయేతర రాష్ట్రాల్లో అధికసంఖ్యలో హిందీ నేర్చుకొంటున్న విషయం మాత్రం యథార్థమని హిందీ ప్రచారం జాతీయ ప్రాముఖ్యంగల నిర్మాణకార్యమని శ్రీ రాజేంద్రప్రసాద్ అన్నారు

సభలకు డాక్టరు రాజేంద్రప్రసాద్ హాజరు కాలేదు అధ్యక్షోపన్యాసం రికార్డుచేసి పంపించారు.

పి. టి ఐ.

సోషలిస్టు ఉద్యమం - ఐక్యతావశ్యకత

సోషలిస్టు వార్త ఆంధ్రశాఖ అధ్యక్షుడు శ్రీ కొన్నలగడ్డ రామలింగయ్యకు ఆంధ్రరాజకీయ రంగంలో ప్రత్యేకమైన స్థానముంది. ఆయన కాలాలతో అందరూ పరిశీలించక పోవచ్చుగాని ఆయనంటే అందరికీ గౌరవం. భారత కమ్యూనిస్టు పార్టీ ఆంధ్రశాఖ స్థాపకులలో ఆయనొకరు అంతే కాక, శ్రీకాకుళం, విశాఖజిల్లాలలో గుంటూరు, కృష్ణా జిల్లాలలో మొట్టమొదటిసారిగా కమ్యూనిస్టు ఉద్యమం నిర్మించడానికి పూనుకొని ఆయన కృతకృత్యులైనారు

మొదటిమంచీ ఆయనకూ పుచ్చలపల్లి సుందరయ్యగారికీ కమ్యూనిస్టు వ్యవస్థ నిర్మాణంలో విభేదాలు వచ్చాయి ఈ విభేదాలకారణంగానే కమ్యూనిస్టు భావ ప్రచారంలోను ఉద్యమనిర్మాణంలో ఇప్పుడు కమ్యూనిస్టు నాయకులమని చెప్పుకుంటున్నవారే వీరికి తీసిపోకపోయి నప్పటికి, రామలింగయ్య గారు ఏ పదవిని నహించక తెరచాటునే ఉంటూ వచ్చారు

మార్క్సిజం, కమ్యూనిస్టు సిద్ధాంతాలను బాగా ఆకళింపు చేసుకున్న రామలింగయ్యగారు స్వతంత్రంగా ఆలోచించగలశక్తిసంపన్నులు. అందుకే, భారతకమ్యూనిస్టుపార్టీ దేశస్వాతంత్ర్యానంతరం పచ్చి హింసావాదుల కూటమిగా మారి, అందుకు విన్నమైన అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్న వారిని అణచ ప్రయత్నించిన రోజులలో ఇతర మేధావులతో పాటు పార్టీలో తెగతెంపులు చేసుకున్నారు. తరువాత కొన్నాళ్ళు భూదానోద్యమంలో ప్రవేశించి ఆ ఉద్యమ వ్యాప్తి కోసం అవిరళ కృషి చేశారు కాని సర్వోదయ నాయకులకు ప్రజలన్నా ప్రజోద్యమాలన్నా కల వివగింపు నిర్లక్ష్యం ప్రత్యక్షంగా అనుభవించి వారినుంచి దూరమైనారు. వారికి సన్నిహితులైన గోరా (శ్రీ గోవరాజు రామచంద్రరావు గారు ప్రారంభించిన పార్టీ రహిత ప్రజాస్వామ్య వుద్యమంలో అదిలో చేరినా, ఆ ఆశయాన్ని నమ్మలేక డాక్టరు లోహియా స్థాపించిన సోషలిస్టు పార్టీలో చేరారు విజయనగరం మహారాజా వారి అనుయాయులు బోషలిస్టు ఉద్యమానికి తిలోదకాలు ఇచ్చి కాంగ్రెసులో చేరిన అనంతరం లోహియా గారికి రామనంగయ్య గారు మినహా, తమ పార్టీ జిల్లాస్థానమైన ఆంధ్రలో ఆ పార్టీ ఉందనిపించడానికి మరెవరూ లేనిచక పోవడం ఒకవిధంగా హర్షించదగిందే

ఆయననాయకత్వం క్రింద కొందిమంది బస్వటికీ లక్ష్యసిద్ధికోసంనిర్విరామంగా కృషిచేసే యువ బందమొకటి సోషలిస్టు పార్టీ వసాశఖఅండన చేరింది.

భారత సోషలిజం ఒక ప్రత్యేక ఉద్యమంగా వర్ధిల్లగలదో లేదో తేల్చుకోవలసిన ఈ తరుణంలో ఆంధ్రలోని సోషలిస్టు కార్యకర్త లందరినీ సమావేశపరచడానికి పూనుకొని రామలింగయ్య గారు అభినందనీయమైన పని చేశారు.

సోషలిస్టు ఉద్యమం సాధారణంగా దేశమంతటా బలహీనంగానే ఉన్నా, ఆంధ్రదేశంలో ఎందుకోగాని మొదటి నుంచీ, రాష్ట్రవ్యాప్తమైన వ్యవస్థ దానికి లోపించింది. లోహియాగారి సోషలిస్టుపార్టీకి గత ఎ

యావజ్జీవితం అధ్యక్ష పదవీ నిర్వహణకు నాసర్ నిరాకరణ

వచ్చే అక్టోబర్ తర్వాత అరబ్ రిపబ్లిక్ పార్లమెంటు ఎన్నికలు

కైరో, మే 27

జీవితాంతం వరకూ పదవిని నిర్వహించవలసిందన్న సూచనను అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాసర్ నిన్న ఇక్కడ నిరాకరించారు దానికి ప్రత్యామ్నాయంగా భవిష్యత్తులో అరబ్ రిపబ్లిక్ నాయకత్వం, అధ్యక్షుడు, ప్రధాని, అధ్యక్షమండలి, మంత్రి మండలితో కూడి ఉండాలని ఆయన పేర్కొన్నారు

గత ఫిబ్రవరిలో ఎన్నికైన నేషనల్ కాంగ్రెస్ (పార్లమెంటు) సమావేశంలో నూతన రాజ్యాంగ నిబంధనలను వివరిస్తూ కేవలం వ్యక్తిగతమైన ఇష్టాయిష్టాల నుంచి రక్షణకల్పించే నిమిత్తం సమిష్టి నాయకత్వాన్ని నెలకొల్పుటకు సరియైన సమయం వచ్చిందని నాసర్ అన్నారు.

వచ్చే అక్టోబర్ లో అరబ్ సోషలిస్టు యూనియన్ మహాసభ జరిగిన ఏమ్మట నేషనల్ అసెంబ్లీ (పార్లమెంటు) కు ఎన్నికలు జరుగుతాయని, తత్ఫలితంగా ఎన్నికయేసభ నూతన శాసనాలను రూపొందిస్తుందని కూడా ఆయన ప్రకటించారు. (ఎ. యఫ్. పి)

లెజిస్లేటివ్ కౌన్సిలుకు శ్రీమతి కమలాకుమారి ఏకగ్రీవ ఎన్నిక

మచిలీపట్నం మే 27

ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ కౌన్సిలుకు కృష్ణాజిల్లా స్థానిక నియోజక వర్గంనుండి కాంగ్రెసు అభ్యర్థి శ్రీమతి వల్లభనేని కమలాకుమారి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రిటర్నింగ్ ఆఫీసరు కలక్టరు శ్రీ ఎస్. ఎ. కరీం వెల్లడి చేసారు ప్రత్యర్థులుగా నిలబడిన నలుగురు నామినేషన్లు వుపసంహరించుకున్నందున శ్రీమతి కమలాకుమారి ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.

కృష్ణాజిల్లా వంచాయితీ సమితుల అధ్యక్షుల సమావేశం నిన్న జరిగింది. జిల్లా వంచాయితీ అధ్యక్షుడు శ్రీ ఉపేంద్రరావు అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు గుంటూరు కృష్ణమూర్తి అధ్యక్షులు, తాడుసుమిల్లి సూర్యనారాయణ ఉపాధ్యక్షులుగా పాతూరి కృష్ణమూర్తి కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు వీరి తరిని శ్రీ యస్. వి. ఆర్. జి నరసింహారావు ప్రతిపాదించగా శ్రీ బూరుగడ్డ నిరంజనరావు బలపర్చారు.

పరిషత్తు చైర్మన్ వంచాయితి సమితి అధ్యక్షుని ఎన్నికలు ఏకగ్రీవంగా జరగడం కృష్ణాజిల్లా చరిత్రలో ఇదే మొదటిసారి అని జిల్లాపరిషత్ చైర్మన్ మాగంటి అంకినీడు పత్రికా విలేఖరులతో చెప్పారు ఈ మనతకు కారణం ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి నాయకత్వమే అని కూడా వారు చెప్పారు. (స్వ.వి)

దేశంలో ఇనుము ఉత్పత్తి పెరుగుదల

న్యూఢిల్లీ, మే 27

భారత దేశంలో 1962 మార్చిలో 2 172 000 మెట్రిక్ టన్నుల ఇనుము ఖనిజం వుత్పత్తి అయినదని గనుల సమాచార కార్యాలయం తెలియజేసింది.

అంతకుముందు ఏడేళ్లలో ఉత్పత్తి అయిన మొత్తంమీద యిది 14 శాతం ఎక్కువ.

రాష్ట్రాలవారి వివరాలు

ఒరిస్సా 507000 మెట్రిక్ టన్నులు బిహార్ - 287000; మైసూరు-141000; మధ్యప్రదేశ్ - 185000; ఆంధ్రప్రదేశ్ 61000; మహారాష్ట్ర - 44000 మెట్రిక్ టన్నులు. సమీక్షా నెలలో ఉక్కుఫ్యాక్టరీకు 841 000 మెట్రిక్ టన్నులు, ఎగుమతికి 280 000 మెట్రిక్ టన్నులు విడుదల చేశారు.

ఏటా 75 లక్షల అమెరికన్ కార్ల అమ్మకం

న్యూయార్క్, మే 27

అమెరికా 1965-70 సంవత్సరాల మధ్య కాలంలో సాలుకు సగటున 7,500 000లో కార్లను అమ్ముతుందని మార్కెట్ రిసర్చ్ డైరెక్టరు (ఫోర్డు మోటారు కంపెనీ) మిస్టర్ రాబర్ట్ ఎగర్ట్ అన్నాడు. గత సంవత్సరాంతంలో చెప్పబడ్డ విధంగా యీ సంవత్సరం చిల్లర అమ్మకం 7 000 000 లు కావచ్చునని ఆయన అన్నాడు. యిది గత సంవత్సరం అమ్మకం అయిన 5,900 000లు బండ్లమీద 18 శాతం పెరుగుదలను సూచిస్తుంది. (నథెన్)

ఉమ్మడి మార్కెట్ లో తటస్థ దేశాలకు స్థానం అవసరం

బ్రిటిష్ లేబర్ పార్టీ అభిప్రాయం

లండన్, మే 27

తటస్థదేశాలకు స్థానం లేకుండే యూరోపియన్ ఉమ్మడి మార్కెటులో బ్రిటన్ చేరికను లేబర్ పార్టీ వ్యతిరేకిస్తుందని పార్టీ అధ్యక్షుడు హేరాల్డ్ విల్సన్ కాబినెట్ యిక్కడొక ఉపన్యాసంలో పేర్కొన్నారు. ఉమ్మడి మార్కెటులో ప్రవేశానికి ఉత్తర అట్లాంటిక్ కూటమిలో చేరాలనే షరతుపెరపాటని కూడా హెచ్చరించారు అన్నారు.

ఆస్ట్రియా, స్వీడన్, స్విట్జర్లాండ్ దేశాలకు 288వ ఆర్టికల్ ప్రకారము హక్కులు లేవట్లయితే చేయగలిగిందేమీ లేదని కూడా వీరు పేర్కొన్నారు.

ఒకవేళ తటస్థ రాజ్యాలు మినహాయింపు పడినట్లయితే వరోధయుద్ధానికి ఉమ్మడి మార్కెటు ఒక వరికరం అవుతుందని హెచ్చరించారు అన్నారు. (సయిన్ పి.)

పోర్చుగల్ కమ్యూనిస్టు పార్టీ ప్రముఖసభ్యుల అరెస్టు

లిస్బన్, మే 27

న్యాయవ్యవస్థలోకాని పోర్చుగీస్ కమ్యూనిస్టుపార్టీ ప్రముఖసభ్యులుఅనేకమందిని పోర్చుగీసులు అరెస్టుచేశారని జాతీయ సమాచార కార్యాలయం నేడు ప్రకటించింది.

ఇటీవల జరిగిన విద్యార్థుల అందోళన కమ్యూనిస్టుల నాయకత్వంలోనే జరిగినట్లు నట్టుబడిన కొన్ని వత్రాలు తెలుపుతున్నాయనికూడా ప్రకటనలో పేర్కొనబడింది. (రాయిటర్)

వడ గాడ్పులకు రిక్షాడ్రైవరుమృతి

అలహాబాదు మే 27

నిన్న ఇక్కడ ఒక రిక్షాడ్రైవరు ఎండ వడ దెబ్బతగిలి మరణించాడు. ఇక్కడ ఉష్ణోగ్రత 114 డిగ్రీలుంది. మూడురోజులనించిపట్టణం లోతీవ్రంగా వడగాడ్పులు వీస్తున్నాయి మధ్యాహ్నం విధులు నిర్వామప్యంగా ఉంటున్నాయి. ఒక రిక్షాడ్రైవరువెట్టణం నించి రైల్వే జంక్షన్ కు ఒక ప్రయాణీకుణ్ని తీసుకుపోయిన కొంతసేపటికే మరణించాడు

పి. టి. ఐ.

వేరుశనగ పంట అభివృద్ధికై ప్యాకేజి పథకం

న్యూఢిల్లీ, మే 27

మూడెగింజల అభివృద్ధి సమగ్రపథకం క్రింద వేరుసెనగ పంటపెంపుదలకు ప్యాకేజి కార్యక్రమం అమలు జరుపుతున్నారు. వేరుసెనగపండే రాష్ట్రాలలో ఒక్కొక్క దానిలో 25 000 ఎకరాలలో యీ కార్యక్రమం అమలు జరిపి వేరుసెనగపంట 40 నుంచి 60 శాతం వరకూ పెంచదమన్నారు మేలు రకం విత్తనాలు ఎరువుల పంపిణీ పాసుపాటి సౌకర్యాలను పరపరా సౌకర్యాలు మొక్కల రక్షణ మేలురకం వ్యవసాయ పద్ధతుల ప్రదర్శన మొదలైన చర్యలు తటస్థలో అమలు జరుపుతారు. మూడెగింజల విషయంలోపంటల పోటీలు కూడ నిర్వహిస్తారు.

వేరుసెనగ పంట భారతదేశంలో 1961-62 48 8 లక్షల టన్నులలో అంతర్జాతీయ సంవత్సరంలో 48- లక్షల టన్నులు 1959-60 లో 80-4 లక్షలు వర్తమాన సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ గుజరాత్, మైసూరు ఉత్తరప్రదేశ్ లలో వేరుసెనగ పంట పెరిగింది.

తృతీయ ప్రణాళిక కాలంలోమాని విత్తనాల ఉత్పత్తి లక్ష్యం 90 లక్షల టన్నులు.

పశ్చిమ గోదావరిజిల్లా విశ్వకర్మ ఫెడరేషన్

కాకినాడ, మే 27

పశ్చిమగోదావరి జిల్లా విశ్వకర్మ ఫెడరేషన్ యీమధ్య యిక్కడ సమావేశమైంది.

శ్రీ వింజరపు వాసాయణ అప్పారావు అధ్యక్షత వహించారు.

భారత అధ్యక్షులుగా డాక్టరు సర్వేపల్లి రాధాకృష్ణన్, ఉపాధ్యక్షులుగా జకీర్ హుసేన్ ఎన్నికైనందులకు ఫెడరేషన్ హర్షాన్ని ప్రకటించారు.

గత ఎన్నికలలో విజయమొందిన లోకసభ శాసన సభ్యులను అభినందిస్తు తీర్మానించారు.

శ్రీయుతులు గంటి రామారావు మోరోజు వీరభద్రరావు మున్నగువారు ప్రసంగించారు. (స్వ. వి.)

'సంజీవరెడ్డి మంత్రివర్గాన్ని బలపరచండి'

కాంగ్రెస్ వాదులకు గురుమూర్తి, లక్ష్మీనరసయ్యల విజ్ఞప్తి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికింద్రాబాద్ మే 27

కాంగ్రెసు వాదులందరూ నిర్దుష్టమైనట్టియూ సమర్థ వంతమైనట్టియూ పరిపాలనను నెలకొల్పుటలో ముఖ్యమంత్రి శ్రీ ఎన్ సంజీవరెడ్డి గారికి తోడ్పడాలని ఇద్దరు మంత్రులు శ్రీయుతులు ఎం ఎస్. లక్ష్మీనరసయ్య బి. వి. గురుమూర్తి గారలు ఉద్ఘాటించారు.

మంత్రులు వారి గౌరవార్థం. కాజీకృష్ణారావు, నెహ్రూనగర్ మండల కాంగ్రెసు కమిటీలు ఏర్పాటుచేసిన ఒక స్వాగతసమావేశంలో మాట్లాడుతూ పైవిధంగా అన్నారు. ఆ సమావేశానికి ప్రదేశ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ బ్రహ్మయ్యగార ప్రాపసం అలంగరించారు.

రవాణా కార్మిక శాఖామంత్రి శ్రీ గురుమూర్తి శాము ప్రజాసేవ నుండి విరమించడలు స్తూ ఉండగా శ్రీ సంజీవరెడ్డి తమను శాసన సభాస్థానానికి పోటీ చేయవలసిందిగా ప్రోత్సహించేగాక తన మంత్రివర్గంలోకూడ చేర్చుకున్నారని అన్నారు శాసనాధికారం చేపట్టినప్పటి నుండి సంజీవరెడ్డిగారు తమ పై ఉంచిన విశ్వాసాన్ని బలపరచుటకే ప్రయత్నిస్తూ ఉన్నానన్నారు తనను శాసనసభకెన్నుకొని విశాలాంధ్రలో ప్రజాసేవ కానికి సేవచేసే అవకాశంకల్పించినందున సికింద్రాబాదు పౌరులకు వారు కృతజ్ఞతలర్పించారు.

సంజీవరెడ్డిగారు మళ్ళీ అధికారంలోనికివచ్చినందువల్ల రాష్ట్రచరిత్రలోనే ఒక క్రొత్త ప్రధానమైన ఘట్టం ప్రారంభమైంది. రాష్ట్ర రాజకీయ జీవితాన్ని శక్తివంతంచేసేందుకు సంజీవరెడ్డి బ్రహ్మానందరెడ్డి బ్రహ్మయ్య గారలు యత్నిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పడు అనేక అభివృద్ధి పథకాలను అమలులో పెట్టుటద్వారా ప్రజల వాంఛితమైన ఆశయాలకు సిద్ధింప జేసేందుకు వారు ప్రయత్నిస్తూ ఉన్నారని శ్రీ గురుమూర్తి అన్నారు

కార్మిక, రవాణా సమస్యలను గ్రహించుటకు శాము ప్రయత్నిస్తున్నామని వారన్నారు. తమకు తెలిసిన నంత వరకు తమ కర్తవ్యాన్ని నిర్వహించుటలో కాంగ్రెసు వాదులు తమకు తోడ్పడగలరని శామాశ్రమన్నారు.

కాంగ్రెసులోని సంస్థాత్మక మరియు పరిపాలనాత్మక శాఖలకు అన్నిస్థాయిలోను సన్నిహిత సమైక్యత ఉండాలని శ్రీ గురుమూర్తి గారు నొక్కి చెప్పారు శ్రీ బ్రహ్మయ్య గారు ప్రదేశ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నిక కావటంవల్ల ఈ లక్ష్యం సిద్ధించగలదని ఆశిస్తున్నామన్నారు

లక్ష్మీ మధ్యతరహా పరిశ్రమల శాఖామంత్రి డాక్టరు లక్ష్మయ్య మాట్లాడుతూ రాష్ట్రం నుండి సంజీవరెడ్డిగారు వెళ్ళిపోయిన రెండేండ్ల కాలంలోనూ రాష్ట్రంలో ప్రభుత్వమే లేదని ప్రజలు భావించారు. ఇప్పుడు సంజీవరెడ్డిగారు తిరిగి వచ్చి అధికారారూఢులైనందుకు బట్టి వారిజల మనస్సుల్లో నుండి సైతం వారిని తొలగించుటకు వారం దరూ పూనుకొనాలని అన్నారు.

డాక్టరు లక్ష్మీనరసయ్య సంజీవరెడ్డిగారి హయాంలో నిర్దుష్టమైన న్యాయబద్ధమైన పరిపాలన ఉండగలదని శాము ప్రజలకు హామీనిస్తున్నామన్నారు తమ వద్దకి ప్రజావసరాలను మాత్రమే చేర్చవచ్చునచో కాంగ్రెసు వారుకి విషయాన్ని సాధించ గలుగుతారు.

సికింద్రాబాదులోని వర్తక వాణిజ్యాన్ని ఉద్ధేశించి క్రమంగా అభివృద్ధి పొందుతున్న పారిశ్రామిక వాతావరణం వల్ల లాభపడుతూ పారిశ్రామిక రంగంలో పెట్టుబడి పెట్టుటకు వారాలోచించాలని మంత్రిగారు కోరారు.

ఒక హైదరాబాదు నగరంలోనే పరిశ్రమలు నిర్వహించుటకు వీలు పడనంతగా కేంద్రీకరింపబడకుండా చూచుటకై ప్రభుత్వం జిల్లాలందు నూ గ్రామాలందు నూ పరిశ్రమలు వృద్ధి జేయబడు తున్నాయనీ మూడవ ప్రణాళిక కాలంలో ప్రతి జిల్లా కేంద్రంలోనూ ఒక ఇండస్ట్రియల్ ఎస్టేటు నాపనకు నిశ్చయించడమైందని మంత్రి గారన్నారు

శ్రీ బ్రహ్మయ్యగారు మాట్లాడుతూ సంకేమ రాజ్యాన్ని స్థాపించుటకై కాంగ్రెసు వివిధ పథకాల సమలులో పెట్టుటకు యిష్టించు తున్నదని ప్రజలకు తెలుసుకొనేటట్లు మూడో ఎన్నికలో వారు కాంగ్రెసును అధికారంలోకి తీసికొని వచ్చారని అన్నారు. మంత్రుల కిచ్చిన స్వాగతం, పై ఆశయాన్ని సిద్ధింప జేసేందుకు వారికి దొరకే ప్రోత్సాహంగా ఉండగలదని వారన్నారు.

ప్రజా స్వామ్య వికేంద్రీకరణతో క్రొత్త నాయకత్వం రంగంమీదికి వచ్చిందని ప్రదేశ కాంగ్రెసు అధ్యక్షులన్నారు. సికింద్రాబాద్ మేయరైన శ్రీ గురుమూర్తి, హైదరాబాదు జిల్లా పరిషదధ్యక్షులైన డాక్టరు లక్ష్మీ నరసయ్య ఇంకెక్కువ ప్రధానమైన స్థానాలనుండి ప్రజాసేవ చేసేందుకు మంత్రి వర్గంలోనికి తీసుకున్నారని వారన్నారు.

శ్రీ గురుమూర్తి గుణగణాలు గురించి బడ్డందువల్లనే వారికి రవాణా శాఖ ఈయబడిందని, ఈశాఖలో ఇంతకు ముందు సంభవించిన శైథిల్యంవల్ల దీన్ని శ్రీ సంజీవరెడ్డి శామేనిర్వహిస్తారని అనుకున్నారని వారన్నారు. శ్రీ గురుమూర్తి సమరతకుచిహ్నంగా ఇందిలి లోపాలను సవరించుటకు వారికి ముఖ్యమైన శాఖాధిపత్యమీయబడిందని వారన్నారు శ్రద్ధావంతుడూ ఆమత జ్ఞుడు ఐన డా॥ లక్ష్మీనరసయ్య వంటి వారికి పారిశ్రామిక శాఖ ఈయబడుట ఎంతగానో తగి ఉన్నది

తొలుత మండల కాంగ్రెసు కమిటీ సభ్యుల మంత్రుల కొసగబడ్డ స్వాగత సభాశాలను నెహ్రూనగర ప్రాంతపు మునిసిపల్ కార్పొరేటరు శ్రీ కె. వి పెంటయ్య చదివారు కార్యదర్శి శ్రీ కె వి. రాములు కృతజ్ఞత తెలిపారు. మంత్రులకు ఎన్నో స్థానిక సంస్థలు పుష్పగుచ్ఛాలర్పించాయి

అణ్వాస్త్రవ్యతిరేక సదస్సు

ఢిల్లీలో మాజీ రాష్ట్రపతిచే జూన్ 16 న ప్రారంభం

న్యూఢిల్లీ, మే 27

అణ్వస్త్రాలకు వ్యతిరేకంగా గాంధీ స్మారక శాంతినిధి ఆధ్వర్యాన ఇక్కడ జూన్ 16 న జరుగనున్న సదస్సును మాజీ రాష్ట్రపతి డాక్టరు రాజేంద్రప్రసాద్ ప్రారంభిస్తారు

ప్రపంచంలో అన్ని ప్రాంతాలనుంచి అనేకమంది తత్వవేత్తలూ శాస్త్రజ్ఞులూ హాజరయ్యే ఈ సదస్సు మూడురోజుల పాటు జరుగుతుంది

గాంధీ స్మారక శాంతినిధి అధ్యక్షులు శ్రీ ఆర్ ఆర్ దివాకర్ నిన్న సాయంత్రం ఒక పత్రికా విలేఖరుల సమావేశంలో ఇలా అన్నారు "మానవ జాతిరక్షకు (అణ్వాస్త్రాల ద్వారా ఏర్పడిన క్లిష్టపరిస్థితిని గురించి ప్రపంచప్రజల మనోభావాన్ని ప్రతిధ్వనించుటమే ఈ సదస్సు ప్రధానోద్దేశం స్పష్టంగా గట్టిగా చెప్పాలంటే ఈ విశ్వవినాశకర క్రీడలో పాల్గొంటున్న వారి మనసుల్ని మార్చే విధంగా ప్రజాభిప్రాయాన్ని రూపొందించుటమే ఈ సదస్సు ముఖ్యోద్దేశం"

డాక్టరు రాజేంద్రప్రసాద్ సదస్సు పూర్తయ్యే వరకు ఢిల్లీలోనేవుండి చర్చలో పాల్గొంటారని శ్రీ దివాకర్ అన్నారు

ఈ సదస్సుకు ఆహ్వానింపబడిన విదేశప్రముఖుల్లో బెర్ట్రాండ్ రస్సెల్ మార్టిన్ లూథర్ కింగ్ లెస్టర్ పియర్సన్ కెన్నిత్ కౌండా. జోబుల్ జేనర్ వున్నారు. ఈ సదస్సుకు అమెరికా రష్యా చైనా. ఫ్రాన్స్ జపాన్ దేశాల నుంచి ప్రతినిధులు వస్తారనుకుంటున్నామని శ్రీ దివాకర్ అన్నారు

దేశంలో ఈ సదస్సుకు ఆహ్వానింపబడిన ప్రముఖుల్లో రాష్ట్రపతి డాక్టరు రాధాకృష్ణన్ ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ శ్రీ రాజగోపాలాచారి శ్రీ జయప్రకాశ నారాయణ వున్నారని శ్రీ దివాకర్ తెలియజేశారు

(పి టి ఐ)

ఇక్బాల్ బేగం హత్యా నేరంలో ముద్దాయి విడుదల

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు మే 27

గత ఫిబ్రవరిలో ఇక్బాల్ బేగం అనే ఆమెనుచంపాడన్న నేరంపై విచారించబడ్డ శంకర్ తల్వార్ ను ప్రధాననగర మేజస్ట్రేటు నేడు వదలి వేశారు.

శంకర్ తల్వార్ ఇక్బాల్ బేగంను తిరుమల్ గిరిలోని గ్రెనేడు రేంజివద్ద గత ఫిబ్రవరిలో హత్యచేశాడని ప్రాసిక్యూషన్ కథనం అతని వద్దనుంని ఒక కత్తి మరణించిన ఆమె ఫోటో స్వాధీనపరచుకున్నారు.

శాఖ ఈయబడిందనీ, ఈశాఖలో ఇంతకు ముందు సంభవించిన శైథిల్యంవల్ల దీన్ని శ్రీ సంజీవరెడ్డి శామేనిర్వహిస్తారని అనుకున్నారని వారన్నారు. శ్రీ గురుమూర్తి సమరతకుచిహ్నంగా ఇందిలి లోపాలను సవరించుటకు వారికి ముఖ్యమైన శాఖాధిపత్యమీయబడిందని వారన్నారు శ్రద్ధావంతుడూ ఆమతజ్ఞుడు ఐన డా॥ లక్ష్మీనరసయ్య వంటి వారికి పారిశ్రామిక శాఖ ఈయబడుట ఎంతగానో తగి ఉన్నది

తొలుత మండల కాంగ్రెసు కమిటీ సభ్యుల మంత్రుల కొసగబడ్డ స్వాగత సభాశాలను నెహ్రూనగర ప్రాంతపు మునిసిపల్ కార్పొరేటరు శ్రీ కె. వి పెంటయ్య చదివారు కార్యదర్శి శ్రీ కె వి. రాములు కృతజ్ఞత తెలిపారు. మంత్రులకు ఎన్నో స్థానిక సంస్థలు పుష్పగుచ్ఛాలర్పించాయి

హైదరాబాదు మే 27

ప్రణాళిక వంచాయితీ రాజ్యశాఖా మంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డిగారిని మే 28 మండి సాయంకాలం 4 నుండి 6 గంటల వరకు ఎవరైనా దర్శించవచ్చునని మంత్రి ప్రైవేటు సెక్రటరీ తెలుపు తున్నారు

ఇటీవలనే డాక్టరు చెన్నారెడ్డిగారికి ఉస్మానియా ఆసుపత్రిలో అపెండిస్సైటిస్ కు గాను శస్త్ర చికిత్స జరిగింది

(ఎ ఎస్. ఎస్)

* * *

హైదరాబాద్ లోని తెలుగు దినపత్రిక "గోలకొండ పత్రిక" యొక్క 36 వ వార్షికోత్సవం ఈ మే 31 వ తేదీన సాయంకాలం 6గంటలకు రాష్ట్ర న్యాయ సమాచార శాఖామంత్రి శ్రీ పి. వి. నరసింహారావు అధ్యక్షతలో జరుగుచున్నది ఈ సందర్భంలో ఒక అందమైన బులెటిన్ ప్రకటింపనున్నట్లు తెలియు చున్నది. (ఎ.ఎస్ ఎస్)

* * *

హైదరాబాద్ లోని కార్మికుల శిక్షణ కేంద్రంలో నిన్న, "తటస్థ రాజ్యాల్లో మూడవ కార్మిక వ్యవస్థను ఏర్పాటు చేయుటను" గూర్చి గోష్ఠి జరిగింది ప్రొఫెసర్ యస్ వి అయ్యంగార్ గోష్ఠిని ప్రారంభించారు శ్రీ అమర్ నాథ్ బర్మన్, స్థానిక లేబరు యూనియన్ నాయకుడు కాక ఈ గోష్ఠిలో ఈ కేంద్రంలోని 30 కంటె ఎక్కువ మంది కార్మికోపాధ్యాయులు పాల్గొన్నారు.

రీజనల్ డైరెక్టరు శ్రీ యస్. ఎ ఎం. మూస్వి ప్రధానతిథిని పరిచయం చేశారు ఉపాధ్యాయ-పరిపాలకుడు శ్రీ సి వి మూర్తి కృతజ్ఞతలు తెలిపారు. (ఎ ఎస్ ఎస్.)

* * *

ఉత్తర ప్రదేశ్ మాజీ గవర్నరు డాక్టరు కె. రామకృష్ణారావు 29 మే సాయంకాలం ఆంధ్రప్రదేశ్ ఎస్. జి ఓలు వారికి సమావేశంలో మాట్లాడనున్నారు

"అభివృద్ధి చెందుతున్న ఆరిక వ్యవస్థలో ప్రభుత్వోద్యోగులు క్రమబద్ధమైన నీతిపరిశ్రమాలు" అను గోష్ఠికి శ్రీ వి. వి. రాజు అధ్యక్షత వహిస్తారు ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్స్ ప్రొఫెసర్ యస్ వి అయ్యంగార్ శ్రీ టి. నాగిరెడ్డి ఎం. ఎ ఎ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రోపాధ్యాయ సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ వామన్ రావు అంజుట్టి చర్చలో పాల్గొంటారు

ఈ మహాసభలో రాష్ట్రమంతటి నుండి 600కు ఎక్కువ మంది ప్రతినిధులు పాల్గొనవచ్చునారు

రెజిగ్నేషన్ సమావేశం రెండు హాళ్లల్లో జరుగుతుంది

రెండు దినాల మహాసభలో రాష్ట్ర ఆర్థిక మంత్రి ప్రజ్ఞానందరెడ్డి సరోజినీ హాలులో 29మే నాడిద్యక్షత వహిస్తారు లీగ్ సెక్రటరీ శ్రీ ఎం. పి పాయ్ 29వ మే నాటి "కార్యవిధానాలు" అనే గోష్ఠిని ప్రారంభిస్తారు.

(ఎ. ఎస్ ఎస్.)

దక్షిణ లావోస్ రాష్ట్ర రాజధాని వామపక్ష దళాల కైవసం

ఉబోల్, మే 27

దక్షిణ లావోస్ రాష్ట్రరాజధాని 'సారవానే,' మూడు రోజుల ముట్టడి అనంతరంనిన్న ఉదయం వామపక్ష దళాల హస్తగతమైనట్లు చేరిన వార్తలవల్ల తెలుస్తున్నది. అయితే ఈ వార్తలు ధృవీకృతం కాలేదు.

మార్గారు పదాతి దళాల్ ఎడతెగని పోరాట ఫలితంగా ఈ పట్టణం తీవ్ర నష్టానికి గురయినట్లు తెలుస్తున్నది

పదాతిదళంలో సహా థాయ్ లెండ్ సైనిక దళం ఒకటి తనశిబిరం నుంచి లావోస్ సరిహద్దువైపు సుమారు 40 మైళ్ళు పురోగమించింది.

ఈ దళం మూడవ పటాలంలో ఇద్దరు అమెరికన్ సైనికాధికారులు పలహా దారులుగా వ్యవహరిస్తున్నారు. మెకాంగ్ కు పశ్చిమ దిశలో సరిహద్దుకు 20 మైళ్ళ దూరాన, సారవానే కు 80 మైళ్ళ దూరాన అమెరికన్ సైనికాధికారులు యుద్ధ సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తున్నది ఆగ్నేయాసియా ఈ కూటమీ ఆధ్వర్యంలో ఆస్ట్రేలియా దళం ఒకటి ఉబోల్ వద్ద ఏర్పాటు అవుతుందని తనకు వర్తమానం చేరినట్టు ఉబోల్ రాష్ట్ర పోలీసు అధిపతి నేడిక్కడ పత్రికా విలేకరులకు తెలిపారు అయితే ఎప్పుడు ఆదళం ఉబోల్ కు చేరేది తనకు తెలియదని ఆయన అన్నారు.

(పి. టి. ఐ.)

చైనాతో స్నేహానికి పాక్ ఉబలాటం

కరాచీ మే 27

చైనాపాక్ సన్నిహిత సంబంధాలు పెంపొందించుకొనేవిషయంలో ప్రస్తుతం పాకిస్తాన్ రెండు కార్యకలాపాలలో నిమగ్నమయి ఉన్నట్లు గోచరిస్తున్నది దేశంలో ప్రజాభిప్రాయాన్ని అనుకూలంగా మార్చుకోవడం మొదటిది తన ముఖ్య మిత్రదేశం అమెరికా విమర్శలకు ఆస్కారం లేకుండేందుకు ప్రయత్నించడం రెండవది.

పాకిస్తాన్ తో ఆర్థిక సహకార స్నేహ సంబంధాలు కుదుర్చుకోవాలన్న చైనా ఆకాంక్షను ప్రోత్సహిస్తూ అధికారుల ఉద్దేశ్యాన్ని ప్రతిబింబించేవిధంగా పాకిస్తాన్ ప్రముఖ దిన పత్రికలు రెండింటిలో నిన్న సంపాదకీయాలు వెలువడ్డాయి

పాకిస్తాన్ మాజీ ప్రభుత్వం తన అంతరంగిక బలహీనతకన్న బయట ప్రోద్బలం వల్లనే పొరుగు కమ్యూనిస్టు దేశాలతో సంబంధంలేకుండా ఒంటరిగా దూరంగా ఉన్నదనీ, వర్గీస్తుతంఅయూబ్ నియంతృత్వ ప్రభుత్వం విదేశ దృష్టితో పశ్చిమ దేశాలతో సైనికసంధులుకుదుర్చుకొంటూ ఆగ్నేయాసియా కూటమివంటి ఒడంబడికలలో చేరుతూ, పొరుగు కమ్యూనిస్టు దేశాలైన రష్యా చైనాలతో శాంతిసాధనకు, స్నేహ సంబంధాలు పెంపొందించు కొనుటకు కృషిచేస్తున్నదనే కారణాలు ప్రస్తుతం పాకిస్తాన్ ప్రభుత్వం చైనాతో స్నేహం చేయాలన్న తన ఆర్యాటానికి కారణాలుగా తెలుపుతున్నది.

చైనాతో అధిక సంబంధాలు అమెరికాతో తమ స్నేహ సవిధంగా సంబంధంపై ఏవిధమైన ప్రభావం పడదనీ వాస్తవానికి దేశ అవసరాలవట్లు అమెరికాకారే ఎక్కువ కాదన్యతతో ఉంటుందని కూడా వారు పేర్కొంటున్నారు

అమెరికా ఫ్రాన్స్ విభేదాలు

ఫ్రెంచి రాబారితో రస్క్ చర్చలు

వాషింగ్ టన్ మే 27

అమెరికా విదేశాంగమంత్రి డీన్ రస్క్, ఫ్రెంచి రాయబారి హెర్వే అల్ఫాండ్ రేపు ఇక్కడ సమావేశమై విధానాల విషయంలో అమెరికా ఫ్రాన్స్ లమధ్య ఏర్పడు విభేదాలను గురించి చర్చలు జరుపుతారు

(ఎ.పి.)

మద్యనిషేధంపై పంజాబ్ లో రిఫరెండం

రాష్ట్ర ముఖ్యమంత్రి కైరాన్ ప్రకటన

పాటియాల్, మే 28

మద్యనిషేధ సమస్యపై రాష్ట్రంలోని యువజనుల అభిప్రాయాన్ని పేకరించాలని తమ ప్రభుత్వం తలపెట్టిన దనీ మద్యనిషేధానికి ప్రజానీకం సుముఖులైతే సంపూర్ణ నిషేధాన్ని అమలు పరచడం జరుగుతుందనీ పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ ప్రతాప్ సింగ్ కైరాన్ నిన్న ఇక్కడ అన్నారు. (పి. టి. ఐ)

పాఠశాలలలో మతబోధ

ఉత్తర్వు జారీచేయాలని రాష్ట్రపతికి శ్రీమతి సుబ్బలక్ష్మి అభ్యర్థన

మద్రాసు మే 27

దేశంలోని పాఠశాలలన్నిటిలోనూ మతబోధ చేయవలసినదిగా ఉత్తర్వు జారీ చేయాలని 76 వళ్ళ వయస్సుగల విద్యావేత్త, ఆర్. సుబ్బలక్ష్మి పేరెక్కడ రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ ను అభ్యర్థించింది.

ఆవిప్రాయ లేఖ్యడే విన్నవుయ్యన్నులో మతబోధ చేయడం ద్వారా మానవులపై చెప్పేమరు ప్రసరించగలదని ఆమె పేర్కొన్నారు.

యావత్తు జీవితాన్ని ఉపాధ్యాయునిగా గడిపిన వారూ, తత్వవేత్తగా అంతర్జాతీయ ఖ్యాతి వార్జించినవారు మాత్రమే సమస్య పై నిర్ణయం గైకొని ఉత్తర్వు జారీ చేయగలరని జూబిలీ సావనీర్ పొందిన సుబ్బలక్ష్మి అన్నారు. పి.టి.ఐ.

ఆల్జీరియాలో పౌరస్వత్వాల పునరుద్ధరణ

ఫ్రెంచి ప్రభుత్వం ప్రకటన

పారిస్, మే 27

రెఫరెండం జరగడానికి ముందు ఆల్జీరియాలో రాజకీయ పౌరస్వత్వాల పునరుద్ధరణకు అనుమతిస్తూ ఫ్రెంచి ప్రభుత్వం నేడు ఒకప్రకటనజారీచేసింది ఆ రోజునుంచి అమలులోకివచ్చేదిగా దీన్ని ఈ విషయాన్ని ఆల్జీరియా లిక్వభుత్వానికి వదిలేశారు.

ఈ ప్రకటనపనుసరించి ఆ పజాలు ప్రజాతంత్ర నిర్వహణకు తిరిగి అధికారం లభిస్తుంది.

స్థానికారులకు ముందు తెలియపరచి రాజకీయపజాలు పక్ష సమావేశాలు జరుపవచ్చు. (ఎ.పి.)

రెండవ వేతన నిర్ణాయక సంఘాన్ని త్వరలో నెలకొల్పాలి

వర్కింగ్ జర్నలిస్టుల సమావేశంలో తీర్మానం

కలకత్తా మే 27

వర్కింగ్ జర్నలిస్టులు పేపర్ల వర్తమానిని తిరిగి కొత్తగా పరిశీలించ వలసిన అగత్యాన్ని వక్కాణిస్తూ వర్కింగ్ జర్నలిస్టుల చట్ట నిబంధనల ప్రకారం రెండవ వేతన నిర్ణాయక సంఘాన్

ఆకాశవాణి

మంగళవారం
29-5-62

హైదరాబాద్ -ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ. 6-30 సుప్రభాతం 6-35 భక్తిరంజని (విజయవాడ నుండి రిలే) 6-55 కార్యక్రమ వివరణ 7-00 తెలుగులో వార్తలు 7-15 సంగీతశిక్షణ (విజయవాడ నుండి రిలే) 7-30 విజయవాడ వలె 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 విఠల్ రావ్ యెల్లప్పాజాధవ్ 8-45 సుగమ్ సంగీత్ 9-00 వివిధ భారతి 9-45 ప్రసార సమాప్తి.

మ. 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 సుగమ్ సంగీత్ 1-15 కె. డి. కటికర్ ఖయాల్ 1-30 వాద్య గోష్ఠి 1-50 తెలుగులో వార్తలు 2-00 హైదరాబాద్ వి వలె 2-10 ఉర్దూలో వార్తలు 2-20 హైదరాబాద్ వి వలె 2-30 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి.

సా. 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 సాహిత్యనందిని 6-30 నగర వాణి 7-00 తెలుగులో వార్తలు 7-15 కన్నడ లోతకు 7-30 యుగళ్ గీత్ 7-45 రేడియో వార్తావాహిని 8-00 మహాశ్వా వ్యాఖ్యాతారక్ ప్రసంగము (హిందీ) 8-10 విరామ సంగీతం 8-15 ప్రాంతీయ ఉత్తరాలకు జవాబులు 8-30 స్వాతిరుపాళ్ కృతులు 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-30 విఠల్ రావ్ యెల్లప్పాజాధవ్ 9-45 సుగమ్ సంగీత్ 10-00 విఠల్ రావ్ యెల్లప్పాజాధవ్ 10-10 కె. డి. కటికర్ ఖయాల్ 10-30 వాతావరణ సూచన. వర్తమాన సమాప్తి.

హైదరాబాద్-బి

60.12 మీ (4990 కిలోసై)

ఉ. 6-30 హైదరాబాదు ఎ వలె 6-45 ప్రసార సమాప్తి (ప్రసారము 1 తరువాయి)

49.02 మీ 6120 కిలోసై

9-00 హైదరాబాదు ఎ వలె 9-45 వార్తాప్రసార సమాప్తి.

42.02 మీ 7140 కిలోసై

మ. 12-30 హైదరాబాదు ఎ వలె 2-00 ఎ కె కమలమ్మాళ్ 2-30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి

12 మీ (4990 కిలోసై)

00 హైదరాబాదు ఎ వలె గ్రామస్థుల కార్యక్రమము 7-00 లో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-45 హైదరాబాద్ ఎ 00 సంస్కృతవాణి (విజయవాడ రిలే) 8-30 హైదరాబాద్ ఎ వలె 9-00 ఎ కె కమలమ్మాళ్ 9-30 హరికథ విజయవాడ నుండి రిలే 10-30 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి.

విజయవాడ

657.1 మీ (840 కిలోసై)

ఉ. 6-30 సుప్రభాత సంగీతం 6-35 భక్తిరంజని 6-55 ప్రసార విశేషాలు 7-00 తెలుగులో వార్తలు 7-15 సంగీతశిక్షణ 7-30 ఎన్. సి. వి జగన్నాథాచార్యులు 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 ప్రసార సమాప్తి.

మ. 12-30 కార్మికుల కార్యక్రమము హైదరాబాద్ నుండి రిలే 1-00 పేంటల్ స్త్రీల కార్యక్రమము 1-30 లలిత సంగీతము 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి

సా. 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 సాహిత్యనందిని 6-30 నగరవాణి 7-00 తెలుగులో వార్తలు 7-15 సంగీతశిక్షణ 7-30 ఎన్. సి. వి జగన్నాథాచార్యులు 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 ప్రసార సమాప్తి.

చతుర్థ ప్రణాళికలో ఉక్కు కర్మాగారాల స్థాపనా కార్యక్రమం

రూపొందించే నిమిత్తం సారధ్యసంఘాన్ని నెకొల్పాలని నిర్ణయం

న్యూఢిల్లీ. మే 27

నాలుగవ పంచవర్ష ప్రణాళికలో వివిధరాష్ట్రాలలో ఇనుము, ఉక్కు కర్మాగారాల స్థాపనా కార్యక్రమాన్ని రూపొందించేందుకు ఒక సారధ్యసంఘం ఏర్పాటు చేయాలని ప్లానింగ్ కమీషన్ ఉక్కు-భారీపరిశ్రమల కేంద్రమంత్రిత్వశాఖ సంయుక్త సమావేశంలో నిర్ణయం జరిగింది.

దేశం ఇంకా తృతీయ ప్రణాళిక ప్రారంభ దశలోనే ఉన్నప్పటికి ఇనుము ఉక్కులకు సంబంధించిన ప్రణాళికల ప్రాథమిక ఏర్పాట్లు చాలా ముందుగానే జరుగువలసి వుంటాయి కాబట్టి అప్పుడే నాలుగో ప్రణాళిక కార్యక్రమం కోసం ఈ సంఘం ఏర్పాటు చేయడం జరుగుతున్నది.

ఎప్పుడో ప్రారంభం కావలసిన బి ఫారో ఉక్కుకర్మాగారపు పని త్వరలోనే అమెరికా నిపుణుల బృందం రాకతోనే ప్రారంభం కాగలదని తెలుస్తున్నది.

ఈ పరిశ్రమ విషయమై సవివరమైన పరిశీలన జరుపడం కేంద్ర ఉక్కు మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ వాంచూ సమావేశానికి హాజరుకాందు వల్ల సాధ్యంకాలేదు.

రూర్కెలా, దుర్గాపూర్ కర్మాగారాలలో పరిమాణంకంటే ఉక్కు ఉత్పత్తి తక్కువగా జరుగుతున్న విషయం సమావేశం దృష్టికి వచ్చింది.

సిమెంటు, రసాయనిక ఎరువులు, మిషనరీ పనిముట్లు మొదలైన కీలక పరిశ్రమల ఉత్పత్తి కార్యక్రమ లో కూడా తీవ్రమైన లోపాలుండడానికి సమావేశం గమనించింది.

మూడో పంచవర్ష ప్రణాళిక సాధించిన ఆర్థిక, సాంఘిక అభివృద్ధిని పరిశీలించే నిమిత్తం వరుసగా అన్ని కేంద్ర మంత్రిత్వశాఖలతోను ప్లానింగ్ కమీషన్ సంయుక్త సమావేశాలలో సమాలోచనలు జరుపనిశ్చయించింది అలాంటి సమావేశాలలో ఇది తొలి సమావేశం. సమావేశానికి హాజరైన వారిలో ప్లానింగ్ కమీషన్ డిప్యూటీ చైర్మన్ శ్రీ గుల్జారీలాల్ నందా, కేంద్ర ఉక్కు, భారీపరిశ్రమలమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం ఇంకా ఇతర ప్లానింగ్ కమిషన్ సభ్యులూ ఉన్నారు.

సిమెంటు ఉత్పత్తి అతి మందకొడిగా సాగుతుండడాన్ని సమావేశం గర్హించింది. అత్యంతావసరమైన సిమెంటు సరఫరా చాలినంతగా లేదని పార్టెక్టు అధికారులు ఫిర్యాదు చేశారు.

సమావేశంలో అందజేయబడిన అంకెల్నిబట్టి ఉత్పాదక పరిమితి 9 474 మిలియన్ల టన్నులున్నప్పటికి 1961-62 సంవత్సరంలో 8.28 మిలియన్ల టన్నులు మాత్రమే ఉత్పత్తి జరిగింది.

వచ్చే సంవత్సరం ఇప్పుడున్న కర్మాగారాల్లోనే సిమెంటు ఉత్పత్తిని పెంచడానికి మార్గాలు చర్చింపబడ్డాయి.

సిమెంటు పరిశ్రమ ప్రతినిధులతో కామ జరిపిన చర్చలను కేంద్రపరిశ్రమలమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నివేదించారు. మరో మిలియన్ టన్నుల మేరకు ఉత్పత్తిని పెంచాలంటే బొగ్గు సరఫరా, విద్యుచ్ఛక్తి రవాణా, విదేశ ద్రవ్యమారకం సౌకర్యాలు చేకూర్చాలని వారు కోరారట.

సిమెంటు కొరతను నివారించడానికి ప్రణాళికటార్గెట్ 15 మిలియన్ల టన్నుల నుంచి 18 మిలియన్ల టన్నులను పెంచాలని శ్రీ సుబ్రహ్మణ్యం సూచించారు. టార్గెటు పెంచితే ఇప్పుడున్నది కాక ఇంకా 15 సిమెంటు ఫ్యాక్టరీలు కెరువ వలసి ఉంటుంది.

ప్లానింగ్ కమిషన్ ఇంకా మంత్రి సూచనను ఆమోదించ నప్పటికీ అంగీకరించే ధోరణిని కనబరచింది.

(పి. టి. ఐ.)

ఆల్జీర్స్ విమానాశ్రయం మూసివేత

ఆల్జీర్స్, మే 27

ఆల్జీరియాకు త్వరలో స్వాతంత్ర్యం లభించ నున్నందున అక్కడ ప్రస్తుతం జరుగుతున్న దౌర్జన్యాలకు భీకావహులై వేల సంఖ్యలో వెళ్ళిపోతున్న యూరోపియన్లను ఆటంక పరచేందుకు ఆల్జీరియా విమానాశ్రయాన్ని ప్రెంచి సైనిక పటాలాలు మొన్న మూసివేశాయి.

ఒక క్రమ పద్ధతిలో వారిని పంపటానికి అనుకూలంగా, ఆదివారంవరకు మైనస్ ఫ్లాంకా విమానాశ్రయానికి ఎవరినీ చేరనీయమని అధికారులు మొన్న తెలియజేశారు. ఈ విమానాశ్రయం దగ్గరకు ఆరోజు ఉదయం 4500 మంది వచ్చారు.

బాదాపు 1,850 మంది యూరోపియన్లతో 19 విమానాలు వెళ్ళాయి. 22 విమానాలు నిన్న వెళ్ళవలసియుండె

ఈ దృశ్యం చూచేవారికి 1960 జులై నెలలో లియోపాల్డ్విల్లి విమానాశ్రయ దృశ్యం గుర్తుకు వచ్చేలా ఉన్నది (ఎ. పి)

అరబ్ రిపబ్లిక్ చేతి వృత్తి మ్యూజియంకు భారతచేనేత వస్త్రాలు

శ్రీ హుస్సేన్ బహూకరణ

న్యూఢిల్లీ. మే 26

కైరోలో నెలకొల్పడానికి ఉద్దేశింపబడిన సంయుక్త అరబ్ చేతివృత్తుల మ్యూజియమునకు అరబ్ రిపబ్లిక్ లోని భారత రాయబారి శ్రీ ఎమ్. ఎ. హుస్సేన్ భారతదేశంలో తయారైన అందమైన చేనేతవస్త్రాలు బహూకరించారు. ఇందునిమిత్తం ఏర్పాటైన ఉత్సవంలో ఈ వస్త్రాలకు అరబ్ రిపబ్లిక్ ఉపాధ్యక్షులు సాంఘిక వ్యవహారాల మంత్రి అయిన శ్రీ పాఫి స్వీకరించారు. అందమైన బెనారస్ సిల్కు చీరలు. కాశ్మీరు ఉన్ని శాలువలు మొదలైన వాటిని బహూకరిస్తూ భారత రాయబారి భారత అరబ్ రిపబ్లిక్‌ల మధ్య శతాబ్దాలుగా నిలచి ఉన్న స్నేహసంబంధాలను గురించి ప్రస్తావించారు. అరబ్ ఉపాధ్యక్షులు శ్రీ హుస్సేన్ ఈ వస్త్రాల మూలంగా భారత దేశంలోని చేతి వృత్తులలో ప్రాచీన పద్ధతులను తెలుసుకోడానికి వీలు అవుతుందని చెప్పారు.

గోవాకు ప్రత్యేక రాష్ట్ర ప్రతిపత్తి అవాంఛనీయం

శ్రీ పీటర్ ఆల్వారిస్ వివరణ

సికింద్రాబాదు, మే 26

గోవాను ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేయాలనడం మత ప్రాతిపదికపై వెలిబుచ్చిన కోర్కెనని గోవన్ జాతీయ నాయకుడు శ్రీ పీటర్ ఆల్వారిస్ నేడిక్కడ విలేకరులతో అన్నారు.

ఇటీవల జరిగిన గోవా జాతీయ కాంగ్రెస్ అయిదవ వార్షిక సమావేశానికి తాను హాజరైనట్లు ఆయన చెప్పారు. గోవాలో మరాఠీ భాషకే ప్రాధాన్యం వుండాలనీ, ప్రక్కన వుండే మహారాష్ట్రంలో సాధ్యమైనంత త్వరలో గోవా విలీనం కావాలనీ ఆ సమావేశంలో తీర్మానించినట్లు ఆయన తెలియచేశారు.

ఏర్పాటు చేయనున్న ప్రాంతీయ సంఘాలలో కాని పార్లమెంటులో కాని గోవాకు ప్రాతినిధ్యం కల్పించే నిమిత్తం నామినేషన్ పద్ధతి అనుసరించరాదనీ, అన్ని సందర్భాలలో వయోజన వోటింగు పద్ధతిపై ఎన్నికలు జరుపవలసిందేనని సమావేశంలో కోరినట్లు శ్రీ ఆల్వారిస్ వివరించారు. నామినేషన్ పద్ధతి ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధమని ఆయన వక్కాణించారు.

గోవా ఎందువల్ల పొరుగు రాష్ట్రంలో విలీనం కావలసి ఉన్నదో పేర్కొంటూ, దానిని ప్రత్యేకంగా అట్టే పెట్టడం డాక్టర్ సాలజార్ కోరికను మన్నించినట్లే కాగలదనీ దాని మూలంగా విచ్ఛిన్నకర శక్తులు బలపడకలవని ఆయన హెచ్చరించారు. (ఎ.ఎన్.ఎస్.)

ఆల్జీరియా భవితవ్యం చర్చించటానికి ట్రిపోలీలో సమావేశం

టెన్ ఫూజి, మే 27

సోమవారం నుండి ప్రారంభమవనున్న ఆల్జీరియా విప్లవ సమితి సమావేశంలో పాల్గొనేందుకు ఆల్జీరియా ప్రవాస ప్రభుత్వసభ్యులు అనేకమంది రాజకీయపరమైన కారణాలనిన్న ట్రిపోలీవచ్చారు

ఆల్జీరియా రాజకీయ భవితవ్యాన్ని పరిపాలనా విభాగాన్ని గురించి ఈ సమావేశంలో చర్చించవచ్చునని తెలుస్తున్నది. (రాయిటర్.)

వివాహం

వరంగల్ మే 26

శ్రీమతి రావెల్ల నరసింహార్య కుమార్తె చిరంజీవి సౌ॥ విమలాదేవికి శ్రీ గోపి రెడి కొమరయ్య పోదరుడు గోవిందయ్యతో ఈ నెల 20వ తేదీన వరంగల్ దుర్గేశ్వరాలయంలో వైభవంగా వివాహం జరిగింది. ఈ వివాహానికి అనేకమంది ఉన్నతాధికారులు అనధికార ప్రముఖులు వచ్చి వధూవరులు వాళ్ళిర్వదించారు. (స్వ. వి)

మాస్కోలో ప్రపంచ శాంతి మహాసభ

పాల్గొనకూడదనే లేబర్ పార్టీ ఆంక్ష ఉల్లంఘించడానికి బెర్ట్రాండ్ రస్సెల్ నిర్ణయం

లండన్, మే 27

బ్రిటిష్ లేబర్ పార్టీలోంచి తొలగిస్తామని బెదిరించి నప్పటికి తాను మాస్కోలో జరుగనున్న ప్రపంచశాంతి మహాసభకు తప్పకుండా నాయకత్వం వహించగలనని తత్వవేత్త బెర్ట్రాండ్ రస్సెల్ ప్రకటించాడు.

"నాకు సముచితంగా తోచిన పని నేను చేస్తాను. ఆ కారణంగా నా అవసరం లేబర్ పార్టీకి లేకుండాపోతే నాకేం బాధలేదు. వారితో సంబంధం లేకుండా నేనుండగలను." అని 90ఏళ్లు నిండిన తత్వవేత్త రస్సెల్ నిన్న అన్నాడు.

హౌస్ ఆఫ్ కామన్స్‌లో ఒక ప్రైవేటు సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ హగ్ గేట్స్కెల్ తనవిధానాన్ని పార్టీమీద రుద్దు తున్నాడని ఒక పార్టీ నాయకుడు ఇలాంటి అధికారాల్ని చెలాయించడాన్ని అనుమతించడం ప్రజాస్వామిక పార్టీలక్షణం కాదని కూడా బెర్ట్రాండ్ రస్సెల్ విమర్శించాడు.

మాస్కో ప్రపంచశాంతి మహాసభతో సహకరించడం మానుకోక పోతే బెర్ట్రాండ్ రస్సెల్‌ను ఇంకా ఆయన ఇద్దరు అనుచరులను పార్టీనుంచి తొలగిస్తామని లేబర్ పార్టీ నాయకులు హెచ్చరించారు. (ఏ. పి.)

"రాజకీయ సమాఖ్య ఏర్పడినమైతే రాజకీయ సన్యాసం"

రాయ్‌వెలన్‌స్కీ బెదరింపు

దక్షిణ రొడీషియా, మే 27

రొడీషియా పెడరేషన్‌లోని మూడు రాజ్యాల మధ్య రాజకీయ సంబంధాలు బెడిసినట్లయితే బహుశా తను పదవి నుండి వైదొలగవచ్చునని సర్ రాయ్ వెలన్‌స్కీ నిన్న ఇక్కడ తెలియజేశారు.

ఉత్తర దక్షిణ రొడీషియాలు న్యాసాలాండ్ రాష్ట్రంలో విడిపోయే పక్షంలో తానేనిదంగా సేవచేయగలడో వివరించవలసినదిగా పెడరల్ ప్రధాని వెలన్‌స్కీనీ పత్రికా విలేఖరులు ప్రశ్నించగా మూడురాష్ట్రాలమధ్య ఏవిధమైన రాజకీయ సంబంధాలు లేకుండే పరిస్థితి ఏర్పడినట్లయితే నేను రాజకీయాలలో ఉంటానని నేననుకోవడంలేదు అని వారు సమాధానం చెప్పారు

కేంద్ర ఆఫ్రికా వ్యవహారాల మంత్రి ఆర్. ఏ బట్లర్ రెండువారాల పాటు పెడరేషన్‌లో పర్యటించి వాస్తవ విషయాలను పరిశీలించి లండన్ చేరడానికి కొన్ని గంటలముందే సర్ రాయ్ ఈ విషయం ప్రసంగించారు.

ఏ రాజకీయ విధానమైనా ఆర్థిక పరిష్టతా మూలంగా ఉండాలని సర్ రాయ్ పట్టుదల. అయితే తమ వర్యటించిన అన్ని ప్రాంతాలలో ఉత్తర దక్షిణ రొడీషియా రాజకీయ సంబంధాలతో ప్రమేయం లేకుండా ఆర్థిక సంబంధాల ప్రాముఖ్యతను గురించే గట్టిగా ప్రస్తావించినట్లు తెలుస్తున్నది.

న్యాసాలాండ్ రొడీషియాలతో ఏదోవిధమైన రాజకీయ సంబంధాన్ని కలిగియుండటం అవసరమనిసర్ రాయ్ పునరుద్ఘాటించారు.

పెడరేషన్ నుండి న్యాసాలాండు విడిపోవడం ప్రతివారికి ప్రమాదమని వీరు పేర్కొన్నారు.

రాజకీయ సంబంధాలతో ప్రమేయం లేకుండానే దేశాలమధ్య ఆర్థిక సంఘటితం సాధ్యం కాదని సర్ రాయ్ నేనేకసార్లు ఉద్ఘాటించారు.

బట్లర్ పర్యటన చాలా ప్రయోజనకరమయిందని ఒక వేళ ఏమైన పరిష్కారం దించబడితే అది ఒక బట్లర్ కే సాధ్యమతవచ్చునని శ్రీరామ్ అన్నారు.

పెడరేషన్ నుండి విడిపోతే న్యాసాలాండ్‌పై ఆర్థిక ప్రభావాన్ని పరిశీలించేందుకు నియమించాలని బట్లర్ సూచించిన నిపుణుల సంఘానికి తన ప్రభుత్వం సంపూర్ణ సహకారం ఇస్తుందని కూడా సర్ విలస్కీ పేర్కొన్నారు.

ఆల్జీరియా హత్యాకాండకు మరి 68 మంది బలి

ఆల్జీర్స్, మే 27

యురిపియన్లు, ముస్లిములు అనే విచక్షణ లేకుండా కాల్పులుజరుపుతూ నిన్నటి దినం మొత్తం 50 సార్లు ఆల్జీర్స్‌లో రహస్య సైనిక సంస్థ దౌర్జన్య కాండలకు పూనుకొన్నది హత్యాకాండ ప్లాస్టిక్ బాంబు ప్రేలుళ్లు పరుగా కొనసాగాయి.

శ్వేతజాతి రహస్య సైనికులచేతుల్లో 15 మంది ముస్లింలు అయిదు గురు యూరోపియన్లు వధించబడినారు వారు కాక 27 మంది గాయ పడ్డారు.

ప్లాస్టిక్ బాంబులు 31 పర్యాయాలు ప్రేల్చబడటంవలన ప్రభుత్వ కార్యాలయాలు భవనాలు పాఠశాలలు ముస్లిముల నివాస గృహాలు చాలావరకు ధ్వంసమయాయి.

మధ్యాహ్నం వరకు పరుపగా కొద్ది నిమిషాలలోనే 10 బాంబులు పాఠశాలలపై 16 బాంబులు ముస్లిముల నివాస గృహాల మీదకు విసరబడినవి.

పశ్చిమ ఆల్జీర్స్‌కు 400 కిలో మీటర్ల దూరాన మొస్టగేనమిలో కూడా అల్లర్లు చెలరేగాయనీ ఈ ప్రాంతంలో గత 24 గంటలలో 12 మంది ముస్లింలు శ్వేతజాతి రహస్యసైనికులచే వధించబడినారని ప్రెంచి అధికారులు తెలిపారు.

ఆల్జీర్స్ రెండవ చివర బూస్ లో ముస్లిం కార్యాలయంలో పని చేస్తున్న యూరోపియన్ క్లర్కు ఒకరు కాల్చి చంపబడ్డారు.

ముస్లిములనే చంపాలని ధ్యేయం పెట్టుకొన్నప్పటికి రహస్యసైనికులు చేసిన నేర దౌర్జన్యాలలో యూరోపియనులు కూడా చాలామంది వధించబడినారు నిన్న ఉదయం ముగ్గురు యూరోపియన్లను దారుణంగా హింసించి చంపారు.

చేటిమధ్యాహ్నం పరకు జరిగిన దాడులలో తిరిగి 16 మంది వధించబడినారు వీరు కాక మరొక 31 మందికి గాయాలు తగిలాయి. నిన్నటి పోయిన వారిలో యిద్దరు స్త్రీలతోసహా 28 మంది గాయపడినవారిలో 19 మంది ముస్లిములు ఉన్నారు.

ఒక ఆల్జీర్స్ పట్టణంలో మాత్రమే 16 మంది ముస్లిములలో కలిపి 32 మంది చనిపోయారు. గాయపడిన 80 మందిలో కూడా పదహారుగురు ముస్లిములే.

ఈ రోజు ప్రేలిన 45 బాంబులలో 45 ఒక ఆల్జీర్స్ నగరంలో ప్రేల్చబడినవి. (ఏ.యస్.పి.)

రహస్యసైనికోద్యమ నాయకుడు జౌహాద్ మరణశిక్ష నిలుపుదల

పారిస్, మే 27

మాజీజనరల్ ఎడ్మండ్ జౌహాద్‌కు విధించబడిన మరణశిక్ష సుప్రీంకోర్టు పునఃపరిశీలించేవరకు నిన్న సాయంత్రం నిలుపుదల చేయబడినట్లు అధికారులు ప్రకటించారు.

ఆల్జీరియాలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా శ్వేతజాతి రహస్య సైనిక సంస్థ కొనసాగిస్తున్న విప్లవంలో పాల్గొన్నందుకుగాను ఇతనికి ఏప్రిల్ 18 వ తేదిని మరణశిక్షవిధించబడింది.

సుప్రీంకోర్టు ఈ కేసు పరిశీలనకు ఎంతకాలం తీసుకుంటుందో తెలియడంలేదు.

ఇతని కేసును పునఃపరిశీలన జరుపవలసిందిగా న్యాయశాఖామంత్రి ప్రభుత్వ ప్రధాన న్యాయమూర్తిని జౌహాద్ న్యాయమూర్తులు కోరారు (ఏ. పి.)

లండన్‌లో బాక్సింగ్ పోటీ

లండన్, మే 26

ప్రపంచ మిడిల్ వెయిట్ విజేత గ్రహాత బ్రిటన్ స్టెర్లింగ్ హుస్సేన్‌తో ప్రముఖ బాక్సర్ సుగార్ రాయ్ రాబిన్‌సన్‌కు జూన్ నెల 23వ తేదిన లండన్ వెంబ్లీ స్టేడియమ్‌లో పోటీ జరుగుతుంది. (ఏ. పి.)

కాశ్మీర్‌పై పాకిస్థాన్ ఎంత రభస చేసినా ఫలితం శూన్యం

బక్షీ గులాం మహ్మద్ ప్రకటన

శ్రీనగర్ మే 27

ఇండియాలో కాశ్మీర్ విలీనాన్ని నూర్పగలశక్తేదీ ఈ భూమిమీద లేదని ప్రధాని బక్షీగులాం మహ్మద్ నిన్న ఇక్కడ ప్రకటించారు.

నేషనల్ కాన్ఫరెన్స్ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ కాశ్మీర్ భారతదేశంలో అంతర్భాగం కావటంతో భద్రతామండలిలో పాకిస్థాన్ ఎంతగా రభస చేసినా ఫలితం ఉండబోదని శ్రీ బక్షీ అన్నారు.

దేశ స్వాతంత్ర్యాన్ని, శాంతిని సమగ్రతను కాపాడాలని కాశ్మీర్ ప్రజలు కృతనిశ్చయులై ఉన్నారని కూడా ఆయనఅన్నారు. (పి టి.ఐ)

ఐ.ఎన్.టి.యు.సి. ఆంధ్రశాఖ కార్యనిర్వాహక వర్గ ఎన్నిక

హైదరాబాదు మే 27

ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఆంధ్రశాఖ అధ్యక్ష కార్యనిర్వాహక సభ్యుల ఎన్నిక యీ నెల 29 తేదిన మధ్యాహ్నం 2 గంటలకు ఆంధ్రరత్న భవనం విజయవాడలో జరుగుతుంది. ఎ.ఎన్.ఎస్.

వాణిజ్య పంటల అభివృద్ధికై చర్యలు

ప్లానింగ్ కమిషన్, మంత్రిత్వశాఖల సంయుక్త సమాలోచనలు

న్యూఢిల్లీ. మే 27

జనుము ఉత్పత్తి దారులకు కనీసధరగిట్టేటట్టు కొన్ని దక్షిణాది రాష్ట్రాల్లో రబ్బీపంటగా ప్రత్తిని ప్రయోగరీత్యా ప్రవేశపెట్టడం, నూనె విత్తనాల కొరకు ప్యాకేజీపథకం మొదలైన కొన్నిచర్యలు వాణిజ్య పంటల్లో ప్రణాళికా లక్ష్యాలను సాధించడానికి తీసుకోవడానికి నిర్ణయించడం జరిగింది.

ఈ నిర్ణయం ఇటీవల ప్లానింగ్ కమిషన్ ఆహార వ్యవసాయ, సాంఘికాభివృద్ధి మంత్రిత్వశాఖల సంయుక్త సమావేశంలో చేసినట్లు తెలుస్తున్నది.

జనుము అత్యధికంగా ఉత్పత్తిగావడం, ప్రత్తి ఉత్పత్తి తీవ్రంగా పడిపోవడం ప్లానింగ్ కమిషన్ సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యలు.

జనుము ఉత్పత్తిప్రణాళికాలక్ష్యాన్ని చేరుకొన్నది 62 శాతం జనుము ఇదివరకే ఉత్పత్తి చేయబడింది. అధికోత్పత్తి ఫలితంగా ధరలు పడిపోయినవి. 25 రూలు మణుగువరకు ధర తగ్గింది. కాబట్టి రైతుకు మణుగుకు 30 రూలు కనీసం గిట్టేట్టు హామీయివ్వాలని కలకత్తాలో నిలువలు చేసిఉంచే. సంస్థ ఈ సంవత్సరం అధికంగా కొనబడి జరపాలని నిర్ణయించడమైంది.

మహారాష్ట్ర మదరాసు. మైసూరు రాష్ట్రాలలో ప్రత్తిసాగు సాంద్రపద్ధతిని సాగింపజేయాలన్నది సంయుక్త సమాలోచనలలో చేయబడిన మరొకనిర్ణయం అందుకోసం అధికనీటి పారుదల సౌకర్యాలు రసాయినిక ఎరువుల సరఫరా రోగనిరోధానికై గంధక రసాయినిక మందులు సమకూర్చాలని నిర్ణయించారు.

అమోనియం సల్ఫేట్ సరఫరా చేయడంలో ప్రత్తి పంటకు ప్రాధాన్యా నివ్వాలని కూడా ప్లానింగ్ కమిషన్ సంబంధించిన మంత్రిత్వశాఖలు కలిసి నిర్ణయించారు. వరిసాగయ్యే మద్రాస్ మైసూర్ ప్రాంతాల్లో ప్రత్తిని రబ్బీ పంటగా ప్రవేశ పెట్టడానికి కూడా పరిశోధనలు జరుగుతున్నవి.

కలకత్తాలోగల జమర్ స్టాక్ ఏజన్సీలో ప్రభుత్వ ప్రతినిధులు ఒక జనుము పరిశ్రమ ప్రతినిధి మాత్రమే ఉన్నారు. అందులో ఉత్పత్తి దారుల ప్రతినిధిని కూడా ఒకరిని చేర్చుకొనడానికి సంయుక్త సమావేశంలో నిర్ణయం జరిగింది.

ప్రత్తి ఉత్పత్తి 12 మిలియన్ల టన్నులు తక్కువకావడానికి కారణం చెడువాతావరణమేనని అభిప్రాయపడుతూ ప్రణాళికా లక్ష్యాల్ని చేరుకోవడానికి సాంద్ర వ్యవసాయ పద్ధతులవలంబించాలని నిర్ణయించారు. (పి టి ఐ.)

జాతీయసమైక్యతాసంఘ సమావేశం

ఎన్నికల ప్రచార సాహిత్య ప్రదర్శన

న్యూఢిల్లీ మే 27

జనరల్ ఎన్నికల సందర్భంలో వివిధ రాజకీయ పక్షాలు తమ ఎన్నికల ప్రచారానికి వినియోగించిన పోస్టర్లు, కరపత్రాలు వచ్చే నెల 2,3 తారీకులలో నిప్పు ప్రకటించినట్లు జూన్ 1.2 తేదీలలో కాదు ఢిల్లీలో జరిగే జాతీయ సమైక్యతా సాధన సంఘసమావేశంలో ప్రదర్శిస్తారు. ఆ తర్వాత ఆ ప్రదర్శనం ప్రజలకు తెరుస్తారు. రాజస్థాన్, పంజాబ్, కేరళ మైసూరు మధ్యప్రదేశ్ రాష్ట్రాలనుంచి అప్పుడే అనేక పోస్టర్లు వచ్చాయి. రాజకీయ పక్షాలపైగాని వ్యక్తులపైగాని చర్య తీసుకోడానికి యిది వుద్దేశింపబడ లేదనీ, వారి ప్రచార విధానాలు, ప్రజల అభిప్రాయాలు తెలుసుకోడానికి మాత్రమేనని కేంద్ర దేశీయాంగ మంత్రిత్వశాఖ లోగడే ప్రకటించింది.

తెల్లసిమెంటు తయారీలో కొత్తపద్ధతి

హైదరాబాదు, మే 27

హైదరాబాదులోని ప్రాంతీయ పరిశోధనాలయం తెల్లసిమెంటు తయారికి కొత్తపద్ధతిని రూపొందించింది. భారత జాతీయ పరిశోధనల అభివృద్ధి సంస్థ పథకం క్రింద యీ కృషి జరిగింది.

ఈ కొత్తపద్ధతి క్రింద తెల్లసిమెంటు తయారికి పొటాష్ సెల్ స్పాన్ సున్నపురాయి, ఇవన్నీ మనదేశంలో పుష్కలంగా దొరుకుతాయి. రంగు రంగుల సిమెంటు పలురకాలు, రంగు సిమెంటు తయారు చేయడానికి తెల్లసిమెంటు అవసరమవుతుంది. ఇటీవలి వరకూ తెల్లసిమెంటు విదేశాల నుంచే దిగుమతి అవుతూవుండేది

హైదరాబాదులోని ప్రాంతీయ పరిశోధనాలయంలో తయారైన తెల్లసిమెంటు విదేశాలనుంచి దిగుమతిఅయ్యే తెల్లసిమెంటుకు తీసిపోదు.

పొటాష్ పెర్ స్పార్, సున్నపురాయి జిప్సం మద్రాసు, ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలలో పుష్కలంగా లభిస్తాయి. వీటిలోరెండు ముడి పదార్థాలు కేరళ, మధ్యప్రదేశ్, గుజరాత్, మైసూర్, బీహారు, ఉత్తర ప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాలలో కూడా దొరుకుతాయి కేరళ, గుజరాతు రాష్ట్రాలలో యిదివరకటి నుంచీ తెల్లసిమెంటు ఫ్యాక్టరీలు పనిచేస్తున్నాయి.

ఈ కొత్తపద్ధతి ప్రకారం ఈవాడిజ్య ఫాయాలో తెల్లసిమెంటునుఉత్పత్తిచేయగోరేవారు "ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, భారత జాతీయ పరిశోధనల అభివృద్ధి సంస్థ, మాండీ భవనం, లిటన్ రోడ్డు న్యూఢిల్లీ. అనే చిరునామాతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరప వచ్చును.

విజయవాడ, మే 27

తొమ్మండుగురు కాపులకు, అయిదుగురు మద్రాసు జూదగాళ్ళకు స్థానిక ఫస్టుక్లాస్ మెజిస్ట్రేటు శ్రీ జి. శివరామప్రసాద్ శిక్ష విధించారు. జూదగాళ్ళకు పదిహేను రూపాయలు జరిమానా వేసారు. (స్వ. వి)

కెనరా బ్యాంక్

జూబిలీ విద్యా నిధి

ఋణం స్కాలర్‌షిప్పులు

కెనరాబ్యాంకు జూబిలీ విద్యానిధితో చేపట్టిన ఏర్పాటు క్రింద కెనరా బ్యాంకు వారు భారతదేశంలో ఉన్నత సాంకేతిక విద్యను అభ్యసించడంకోసం ఆర్థిక సహాయం అవసరమయ్యే అత్యంత ప్రతిభా శాలులైన విద్యార్థులకు ఋణమును మంజూరు చేస్తారు.

నిర్ణీత ఫారంకోసం మనిఆర్డరు ద్వారా ఒక రూపాయిని చెల్లించి, కూపనుమీద పేరును, చిరునామాను విడి విడి అక్షరాలలో శుభ్రంగాబ్రాసి, బెంగుళూరు-2 లో 110-112 సిల్వర్ జ్యూబిలీ పార్క్ రోడ్ లో ఉన్న కెనరా బ్యాంక్ జ్యూబిలీ విద్యానిధి కార్యదర్శికి ఒక దరఖాస్తును పంపవలెను. జవాబులు పొందగోరువారు తగినంత పోస్టేజిని పంపుతూ ఉత్తర ప్రత్యుత్తరాలను ఇంగ్లీషులో జరుపవలెను.

జూన్ 30 వ తేదీకల్లా నిధికి దరఖాస్తులు అందాలి.

జూలై నెలాంతానికి సెలెక్టర్లు పూర్తి చేయబడి కెనరా బ్యాంకు లిమిటెడ్ చే ఋణాలు మంజూరు చేయబడును.

కెనరా బ్యాంక్ లిమిటెడ్

వ్యవ స్థాపన: 1906.

అనుమతి లేకుండా మిల్లులు కొన్న ప్రత్తి స్వాధీనం